నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నిజామాబాద్-కామారెడ్డి

1

శనివారం | జనవరి 11, 2025 | www.navatelangana.com

వ్యవసాయాధికారికి సన్మానం

నవతెలంగాణ-రామారెడ్డి

మండల వ్యవసాయ అధికారిణిగా బాధ్యతలు స్వీకరించిన భానుశ్రీకి శుక్రవారం మండల ఫర్టిలైజర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఏఈఓ రాకేష్, అసోసియేషన్ సభ్యులు భాస్కర్ రెడ్డి, జంగం శివశంకర్, దిలీప్ రెడ్డి, నాగరాజు, భానుచందర్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



వ్యవసాయాధికారిని సన్మానిస్తున్న ఫర్టిలైజర్ అసోసియేషన్

ఆర్కిడ్స్ స్కూల్లో సంక్రాంతి వేడుకలు

నవతెలంగాణ-కామారెడ్డి

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని కామారెడ్డిలోని ఆర్కిడ్స్ పాఠశాలలో శుక్రవారం ముగ్గుల పోటీ నిర్వహించారు. బొమ్మల కొలువుతో పాటు, ఈ ముగ్గుల పోటీలో విద్యార్థినిలు రంగు రంగుల ముగ్గులతో పాటు హరిదాసు, గంగిరెద్దుల బొమ్మలను ముగ్గులతో వేసి, ఆ బొమ్మలను గొబ్బెమ్మలతో అలంకరించి అందరిని అబ్బుర పరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్, ప్రిన్సిపాల్ గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇదేవిధంగా ప్రతి పండుగ విశిష్టతను విద్యార్థులకు తెలియజేస్తు వేడుకలను నిర్వహిస్తామన్నారు. ఆర్కే గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ సిఈవో యం. జైపాల్‌రెడ్డి, పాఠశాల డైరెక్టర్ యం.సదాశివరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ భూలక్ష్మి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.





ఆర్మూర్ బస్టాండ్‌లో ప్రయాణికుల రద్దీ.. బస్సు ఎక్కేందుకు పోటీ

'సంక్రాంతికి వస్తున్నాం'

- సొంతూర్లకు ప్రయాణమవుతున్న పట్నం వాసులు
- ప్రయాణికులతో కిటకిటలాడిన బస్టాండ్‌లు

నవతెలంగాణ-ఆర్మూర్

బస్టాండ్‌లకు సంక్రాంతి రద్దీ నెలకొంది. పండుగను తమ కుటుంబీకులతో కలిసి నిర్వహించుకునేందుకు పట్టణాల నుంచి పల్లెలకు ప్రయాణం అవుతున్నారు. ఈ నేపథ్యంలో బస్టాండ్‌లు ప్రయాణికులతో కిటకిటలాడు తున్నాయి. ఇప్పటికే సంక్రాంతి పండుగ నేపథ్యంలో ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతుంది. నిజామాబాద్ రీజియన్ నుంచి మొత్తం 444 ప్రత్యేక బస్సులను తిప్పుతుంది. ప్రధానంగా హైదరాబాద్ జేబీఎస్ నుంచి నిజామాబాద్, కామారెడ్డి, ఆర్మూర్, బోధన్, బాన్సువాడ తదితర రూట్‌లలో నడుపుతోంది. శనివారం నుంచి వరుస సెలవుల నేపథ్యంలో శుక్రవారం పట్నంలో డ్యూటీలు ముగించుకున్న పలువురు సొంతూర్లకు పయణం అయ్యారు. నేడు మరింత రద్దీ నెలకొననుంది. హాస్టళ్లలో ఉంటున్న విద్యార్థులు సైతం సొంతూర్లకు తరలివెళ్లారు. ఈ నేపథ్యంలో బస్టాండ్‌లు కిటకిటలాడుతున్నాయి. నిజామాబాద్ జిల్లాకు ప్రధాన జంక్షన్‌గా ఉన్న ఆర్మూర్ బస్టాండ్‌లో ప్రయాణికుల రద్దీ పెరిగింది. ప్రధానంగా నిజామాబాద్ - నిర్మల్, ఆదిలాబాద్, నిజామాబాద్ - మెట్‌పల్లి- కోరుట్ల- జగిత్యాల-కరీంనగర్- వరంగల్ మార్గాల్లో రద్దీ నెలకొంది. మహాలక్ష్మి పథకం ప్రారంభించిన తర్వాత బస్సుల్లో విపరీతంగా రద్దీ పెరగగా.. ఇటీవల కొంత మేర తగ్గి బస్సుల్లో సీట్లు లభించాయి. కానీ ప్రస్తుతం పండుగ నేపథ్యంలో బస్సుల్లో నిలబడి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది.

సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభలను విజయవంతం చేయండి

నవతెలంగాణ-మాక్లూర్

సంగారెడ్డపట్టణంలో ఈ నెల 25వ తేదీ నుంచి 28 వరకు నిర్వహించనున్న సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని పార్టీ ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి పల్లపు వెంకటేశ్ పిలుపునిచ్చారు. మండలంలోని మాదాపూర్ గ్రామంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో నిర్వహించి మాట్లాడారు. ఈ మహాసభల్లో గత మూడు సంవత్సరాలుగా చేసిన పనిని సమక్షించి రాబోయే మూడు సంవత్సరాలకి భవిష్యత్తు ప్రణాళిక ఏర్పాటు చేసుకోనున్నట్టు తెలిపారు. ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు కోసం పేదలకి డబుల్ బెడ్రూం గానీ రైతులకి రైతు భరోసా, రైతు బీమా అట్లాగే వృద్ధులకి, వికలాంగులకు, వితంతువులకి పెన్షన్ పెంచుతమన్న పెన్షన్ విషయంలో ఈ అంశాల పైన రాజీలేని పోరాటం నిర్వహిస్తామని తెలిపారు. సీపీఐ(ఎం) ప్రజల పక్షాన నిరంతరం ప్రజా సమస్యల కోసం పోరాటం చేస్తుందని తెలియజేశారు. మహాసభలు జరుగుతున్నందున రాబోయే రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారానికై పార్టీకి సహకారం అందించాలని కోరారు. తొలిరోజున 25న నిర్వహించనున్న బహిరంగ సభకు రైతులు, కార్మికులు, ప్రజలు, మేధావులు, విద్యార్థులు, పెద్ద ఎత్తున పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మండల.కార్యదర్శి కొండ గంగాధర్, కంది ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పల్లపు వెంకటేశ్

ఆశాల కోసం గళమెత్తండి

- ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలు నిర్ణయించేలా బడ్జెట్ సమావేశాల్లో అసెంబ్లీలో లేవనెత్తండి
- సీఐటీయూ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేల క్యాంప్ కార్యాలయాల ఎదుట ఆశాల ధర్నా.. వినతి
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 8 నియోజకవర్గాల్లో నిర్వహించిన ఆశాలు

నవతెలంగాణ-విలేకరులబృందం

ఆశా వర్కర్‌లకు కనీస వేతనం ఫిక్స్‌డ్‌గా రూ.18 వేలు నిర్ణయించేలా రానున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఆశాలు కోరారు. ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాల ఎదుట ఆశాలు శుక్రవారం నిరసన చేపట్టి వినతి పత్రాలు అందజేశారు. ర్యాలీలు చేపట్టి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాల యాలకు చేరుకొని నిరసన చేపట్టి తమ గోడు వెల్లబోసుకున్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా నిజామాబాద్ రూరల్, అర్బన్, బాల్కొండ, బోధన్, బాన్సువాడ, జుక్కల్, కామారెడ్డి, ఎల్లారెడ్డి ఎమ్మెల్యేల క్యాంప్ కార్యాలయాల ఎదుట నిరసనలు చేపట్టి వినతిపత్రాలు అందజేశారు.

కంఠేశ్వర్ : ఆశా వర్కర్లకు ఫిబ్రవరి బడ్జెట్ సమావేశాల్లో 18 వేల రూపాయల ఫిక్స్ వేతనాన్ని నిర్ణయించాలని సిఐటియు నిజామాబాద్ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్ చేశారు. శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో బైపాస్ రోడ్డు నుండి ఆశ వర్కర్లు పెద్దఎత్తున ర్యాలీగా రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఇంటి వరకు చేరుకొని ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా నూర్జహాన్ మాట్లాడుతూ.. ఆశాల సమస్యల పైన రాష్ట్ర ప్రభుత్వం పైన ఒత్తిడి చేయాలని, అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఫిక్స్‌డ్ వేతనం రూ.18,000 ప్రకటనతో పాటు ఇతర సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా ప్రమోషన్, పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు.

గతంలో నిరవధిక సమ్మె సందర్భంగా నాటి హెల్త్ డైరెక్టర్ శ్రీనివాస్‌రావు ఆశా యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీతో చర్చలు జరిపి కొన్ని నిర్దిష్టమైన హామీలు ఇచ్చారని, వాటి పరిష్కారం కోసం ఐఎఎస్ ఆఫీసర్ ఆధ్వర్యంలో కమిటీ వేస్తామని వేసిన కమిటీ ఆశాల సమస్యలను పరిశీలించి ప్రభుత్వానికి తగిన ప్రతిపాదనలు పంపే విధంగా చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారని, కానీ ఇప్పటి వరకు తమ డిమాండ్‌లు పరిష్కరించలేదని తెలిపారు. కనీస హామీ, ఉద్యోగ భద్రత, రూ.50 లక్షల ఇన్సూరెన్స్, మట్టి ఖర్చులు, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ సెలవులు తదితర సమస్యలు పరిష్కరించాలని విన్నవిస్తున్నా స్పందించడం లేదని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల నాటి నుండి నేటి వరకు ఈ సంవత్సర కాలంలో మంత్రులకు, ఎంఎల్ఎలకు, ఉన్నతాధికారులకు ఆశాలు అనేక విజ్ఞప్తులు చేసినా స్పందించకపోవడంతో తీవ్రమైన ఆందోళనకు ఆశాలు గురవుతున్నారని అన్నారు. ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.18,000లు ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలి. పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలి. ఏఎన్ఎం ట్రైనింగ్ పూర్తి చేసిన ఆశాలకు, ఏఎన్ఎం పోస్టుల్లో ప్రమోషన్ సౌకర్యం కల్పించాలి. వెయిటేజీ మార్కులు వెంటనే నిర్ణయించాలని కోరారు. ఆశాలకు పని భారం తగ్గించాలని, పారితోషికం లేని పనులు చేయించకూడదని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ యూనియన్ జిల్లా నాయకులు సుకన్య, రేణుక, రమ, బాలమణి, శోభ, సిహెచ్ నర్స్, రాధా, చందన, స్వప్న, లలిత, బాలమణి, రాజకల, రేఖ తనుజ, శ్యామల, సబిత, ఇంద్ర, సాహిర, వహీదా తదితరులు పాల్గొన్నారు.

అంతకుముందు అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ క్యాంప్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టి పీఏ గణపతికి వినతిపత్రం అందజేశారు.





కంఠేశ్వర్ : రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్తున్న సీఐటీయూ నాయకులు, ఆశాలు.. బాల్కొండ ఎమ్మెల్యే వేముల కార్యాలయంలో..

కామారెడ్డి ఎమ్మెల్యే ఇంటి ఎదుట ధర్నా

కామారెడ్డి : ఆశ వర్కర్లు తమ సమస్యలను పరిష్కరించేలా అసెంబ్లీలో మాట్లాడాలని కోరుతూ శుక్రవారం కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి క్యాంపు కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టి కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. తాము అందజేసిన వినతి పత్రాన్ని తమ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అందజేయాలని, తమ సమస్యలపైన రాష్ట్ర ప్రభుత్వం పైన ఒత్తిడి చేయాలని, అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఫిక్స్‌డ్ వేతనం రూ.18,000 లు ప్రకటనతో పాటు ఇతర సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆశాల యూనియన్ (సీఐటీయూ) కామారెడ్డి జిల్లా అధ్యక్షురాలు ఇందిర, కార్యదర్శి రాజశ్రీ, పిహెచ్సి అధ్యక్ష కార్యదర్శులు మమత, ప్రమీల, పద్మ లావణ్య, రాజమణి, మణెమ్మ, భాగ్యలక్ష్మి, లావణ్య, పద్మ, జిల్లాలోని ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

ఆశాలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

ఎల్లారెడ్డి (లింగంపేట్) : గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న టువంటి ఆశ వర్కర్లను ప్రభుత్వం వెంటనే రెగ్యులర్ చేయాలని కనీస వేతనం రూ.18 వేలు చెల్లించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ ఎల్లారెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. అనంతరం క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబాకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ డివిజన్ అధ్యక్షురాలు మంజుల భాగ్య సంధ్య స్వరూప ఆయా మండలాలు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.







బోధన్‌లో సీఐటీయూ నాయకులు శంకర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆశాల వినతి.. రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎదుట మాట్లాడుతున్న నూర్జహాన్.. కామారెడ్డిలో నినాదాలు చేస్తున్న ఆశాలు



ఎల్లారెడ్డి క్యాంప్ కార్యాలయంలో..



నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే కార్యాలయంలో..



జుక్కల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వినతిపత్రం అందజేత

నవోదయ ప్రవేశ పరీక్షకు పటిష్ట ఏర్పాట్లు

- అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు)



సమీక్షలో మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్

నవతెలంగాణ-కామారెడ్డి

నవోదయ విద్యాలయంలో ఆరవ తరగతిలో ప్రవేశం కోసం ఈనెల 18వ తేదీన నిర్వహించే పరీక్షకు జిల్లాలో 14 సెంటర్లు ఏర్పాటు చేశామని, పరీక్ష పటిష్టంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని కామారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) శ్రీనివాస్ రెడ్డి అధికారులకు సూచించారు. నవోదయ ఆరవ తరగతిలో ప్రవేశ పరీక్ష కోసం లైన్ డిపార్ట్మెంట్స్ తో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి సెంటర్‌కు చీఫ్ సూపరింటెండెంట్ , డిపార్ట్మెంటల్ ఆఫీసర్ తో పాటు ఇన్విజిలేటర్లను నియమించామని తెలిపారు. అడిషనల్ కలెక్టర్ లైన్ డిపార్ట్మెంట్స్ అయినా విద్యుత్ శాఖ, ఆరోగ్యశాఖ, పోలీస్ శాఖ, మున్సిపల్ వివిధ డిపార్ట్మెంట్స్ అధికారుల తో సమావేశం నిర్వహించి పటిష్టమైన ఏర్పాట్లు తగిన ఆదేశాలు అందజేశారు. ప్రతి సెంటర్లోనూ విద్యార్థులకు సౌకర్యంగా తాగునీరు ఏర్పాటు చేయాలని, పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ప్రవేశ పరీక్ష సమయం ఉదయం 11:30 నుండి 1:30 వరకు ఉంటుందని తెలియజేశారు. నవోదయ ప్రవేశ పరీక్షకు అన్ని రకాల ఏర్పాట్లను పటిష్ఠంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పరీక్షలకు సన్నద్ధం చేయాలి

- ఉత్తీర్ణతాశాతం పెంచాలి
- ప్రిన్సిపాల్స్‌తో సమావేశంలో జిల్లా ఇంటర్ విద్యా అధికారి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ


ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యాభ్యాసం చేస్తున్న పేద, బడుగు, బలహీన వర్గాలు, మైనారిటీల విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు సన్నద్ధం చేయాలని జిల్లా ఇంటర్ విద్య అధికారి శ్రీరవికుమార్ ఆదేశించారు. శుక్రవారం జిల్లా ఇంటర్ విద్య అధికారి కార్యాలయంలో ప్రిన్సిపాల్‌ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్ విద్య అధికారి మాట్లాడుతూ సంక్రాంతి సెలవుల అనంతరం చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించి వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. రాష్ట్ర ఇంటర్ బోర్డు కమిషనర్ ఆదేశం మేరకు 90 రోజుల ప్రణాళికను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. కళాశాలలో ఇదివరకే సిలబస్ పూర్తి చేసినందున మరోసారి రివిజన్‌తో పాటు ప్రయోగశాలలో ప్రాక్టికల్స్ అన్నిటిని పూర్తి చేయాలని ఆదేశించారు.

అవసరమైతే ప్రయోగశాలలో అవసరమైన ముడి పదార్థాలను సమకూర్చుకోవడానికి ఇంటర్ బోర్డు డబ్బులు సమకూరుస్తుందని అన్నారు. ప్రయోగ పరీక్షలకు ప్రయోగశాలలు సిద్ధం చేయాలని, ప్రతి కళాశాలలో సిసి కెమెరాలు బిగించాలని ఆదేశించారు. అర్ధ సంవత్సరం పరీక్షలలో వచ్చిన మార్కులను దృష్టిలో పెట్టుకొని వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక శిక్షణతో పాటు ఎంసెట్, ఎప్ సేట్ తరగతులు కూడా నిర్వహించాలని ఆదేశించారు. ఇంటర్ మార్చ్ పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ కళాశాలలో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని దానికి తగిన చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ లను ఆదేశించారు. కళాశాలకు హాజరు కాని విద్యార్థులను కళాశాలకు రప్పించేందుకు చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు అర్థం కానీ సబ్జెక్టులను పదే పదే బోధించడం, పరీక్షలు నిర్వహించి వారి భవిష్యత్ ను తీర్చి దిద్దాలని అన్నారు. ప్రతి విద్యార్థి హాజరు పట్టికను నిర్వహించడంతోపాటు మార్కులను ప్రతి సబ్జెక్టులో పరిశీలించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్‌లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీఐఈవో

సమీక్షకు హాజరైన కలెక్టర్‌లు



సమావేశంలో నిజామాబాద్ కలెక్టర్

నవతెలంగాణ-నిజామాబాద్

హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయంలో కలెక్టర్‌లతో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్షసమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో సంక్షేమ పథకాల అమలు తీరును సమీక్షించారు. వీటితో పాటు రాబోయే కాలంలో చేపట్టనున్న పథకాలపై సూచనలు, సలహాలు ఇచ్చారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్లు, రైతుభరోసా, రేషన్‌కార్డుల పంపిణీ తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సమీక్షకు నిజామాబాద్ కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతుతో పాటు, కామారెడ్డి కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ హాజరైయ్యారు.



సమావేశంలో కామారెడ్డి కలెక్టర్

461 గ్రాముల గంజాయి పట్టివేత

ఐదుగురు నిందితుల్లో ఒకరు మైనర్



వివరాలు వెల్లడిస్తున్న సీఐ శ్రీనివాస్‌రాజ్

నవతెలంగాణ-కంఠేశ్వర్

నగరంలోని నాలుగవ పోలీస్ స్టేషన్ పరిధిలో 461 గ్రాముల గంజాయిని పట్టుకున్నట్లు నిజామాబాద్ నగర సీఐ శ్రీనివాస్ రాజ్ తెలిపారు. 4వ టౌన్‌లో శుక్రవారం విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. విశ్వసనీయమైన సమాచారం మేరకు అధికారుల పర్యవేక్షణలో 4వ టౌన్ ఎస్ఐ తన టీం తో వినాయక నగర్ లో ఒక ఇంటిపై దాడి చేసి నలుగురు వ్యక్తులు ఆకాష్, రోహిత్ కుమార్, శివరానా రామతేజ్ రెడ్డి, రాకేష్ ఇంకా ఒక మైనర్ బాలుడిని పట్టుకుని వారి వద్ద నుండి మొత్తం 461 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. వారి ఉపయోగించిన ఐదు సెల్ ఫోన్లు, రెండు మోటార్ సైకిల్, ఒక కారును, గంజాయి ప్యాకింగ్ చేయటానికి ఉపయోగించే 18 ఖాళీ ప్లాస్టిక్ కవర్స్‌ను పంచనామ నిర్వహించి సీజ్ చేసి, స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా ఎన్‌డిపిఎస్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి 10.1.25 న ఐదుగురిని కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. నిజామాబాద్‌లో ఎవరైనా డ్రగ్స్ కార్యకలాపాలు నిర్వహించినట్లయితే కఠిన చర్య తీసుకుంటామని హెచ్చరించారు. వీటిని అరి కట్టడానికి ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు గట్టి నిరంతర నిఘా పెడుతున్నట్లు తెలిపారు. ప్రజల సహకారంతో గంజాయి భూతం నిర్మూలన కు కృషి చేస్తామని ప్రజలు తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఏమైనా సమాచారం వుంటే తమకు ఇవ్వాలని కోరుతున్నామన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల కదలికలపైన, కాలేజి యాజమాన్యం తమ విద్యార్థుల కదలికల పైన దృష్టి సారించి దుర్వ్యసనాల బారిన పడకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాలుగవ పోలీస్ స్టేషన్ ఎస్ఐ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
2
శనివారం | జనవరి 11, 2025 | www.navatelangana.com

రాష్ట్రస్థాయి ఖోఖోకు గురుకుల విద్యార్థి ఎంపిక



నవతెలంగాణ-మెండోర

వరంగల్లో జరుగుచున్న రాష్ట్రస్థాయి సీనియర్ కొక్కో పోటీల్లో పోచంపాడ్ బాలుర గురుకుల కళాశాల విద్యార్థి బి.భూమేష్ (ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్-ఎంపిసి) ఎంపికయ్యాడని కళాశాల ప్రిన్సిపాల్ కె.సురేందర్ తెలిపారు. కళాశాల విద్యార్థి రాష్ట్ర క్రీడలకు ఎంపిక కావడం ఆనందదాయకమని ఏటిపి సుద్దాల హరీష్ గౌడ్ తెలిపారు. తమ కళాశాల విద్యార్థి రాష్ట్ర క్రీడలకు ఎంపిక అయ్యేవిధంగా శిక్షణను ఇచ్చిన పిడి సంజీవును ప్రిన్సిపాల్, ఉపాధ్యాయుల బృందం అభినందించారు.

తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-ఆర్మూర్

తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం రెవెన్యూ డివిజనల్ అధికారి రాజా గౌడ్, ట్రెజరీ శాఖ, ఎస్‌టిఓ రాములు చేతుల మీదుగా నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో డివిజన్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్ అధ్యక్షులు బాబా గౌడ్, ప్రధాన కార్యదర్శి బొమ్మెన శంకర్, కోశాధికారి మాదరి సాయన్న, తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో సీనియర్ జర్నలిస్టు విజయ్ మృతి

- సంతాపం తెలిపిన పలువురు



నవతెలంగాణ-కంఠేశ్వర్

సీనియర్ జర్నలిస్టు విజయ్ హఠాన్మరణం చెందడం బాధాకరమని, ఆయన సేవలు మరువలేనివని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతడుపుల రామకృష్ణ అన్నారు. శుక్రవారం ఉదయం విజయ్ గుండె పోటుతో హఠాన్మరణం చెందడంతో నిజామాబాద్ జర్నలిస్టులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ఈ సందర్భంగా ఆయన పార్థివ దేహానికి ప్రెస్ క్లబ్ కమిటీ, వెల్ఫేర్ కమిటీ, స్టాఫ్ రిపోర్టర్ అసోసియేషన్, నిజామాబాద్ నగర జర్నలిస్టుల ఆధ్వర్యంలో నివాళులర్పించారు. సీనియర్ జర్నలిస్టు విజయ్ కుటుంబాన్ని ఓదార్చారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ.. జర్నలిస్టుగా సమాజానికి ఉపయోగపడే ఎన్నో కథనాలు, వార్తలు రాశారని, ఆయన మరణం పత్రికా లోకానికి తీరనిలోటని అన్నారు. అందరితో నవ్వుతూ, కలివిడిగా ఉండేవాడని గుర్తు చేసుకున్నారు. అనంతరం అంత్యక్రియలో నిజామాబాద్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

విద్యార్థులకు రైటింగ్ ప్యాడ్స్, పెన్నులు పంపిణీ

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని నరసాపూర్ గ్రామానికి చెందిన డాక్టర్ పడాల పురంధర్ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శుక్రవారం రైటింగ్ ప్యాడ్స్, పెన్నులు, పండ్లు పంపిణీ చేశారు. డాక్టర్ పురంధర్ తన కుమారుడు పడాల సాత్విక్ పుట్టినరోజును పురస్కరించుకొని అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాలలో 73 మంది విద్యార్థులందరికీ రైటింగ్ ప్యాడ్స్, పెన్నులు, పండ్లు పంపిణీ అందజేశారు. పాఠశాలకు రెండు వైట్ బోర్డ్స్ (టీచింగ్ బోర్డ్స్) ను తన కుమారుడి చేతుల మీదుగా బహుమతిగా అందించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు పడాల సాత్విక్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజేందర్, ఉపాధ్యాయులు రాజ్ పండరి, దిలీప్ కుమార్, కావ్య, పద్మ సౌజన్య రుచిత, సంజన, తదితరులు పాల్గొన్నారు.

గంజాయి, డ్రగ్స్‌ను నియంత్రించాలి

- ఎస్‌హెచ్‌ఓకు సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ వినతి

నవతెలంగాణ-డిచ్‌పల్లి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మండలంలో గంజాయి, ఇతర మాదకద్రవ్యాలను నియంత్రించాలని డిచ్‌పల్లి ఎస్‌హెచ్ఓ మోహమ్మద్ షరీఫ్‌కు సీపీఐ (ఎంఎల్)మాస్ లైన్ ఆధ్వర్యంలో శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ మండల కార్యదర్శి బి. మురళి మాట్లాడుతూ.. మండలంలో గంజాయి ఇతర మాదక ద్రవ్యాలకు విద్యార్థులు, యువత అలవాటు పడుతున్నారని, ఇందుకు డ్రగ్స్ విరివిగా దొరకడమే కారణమనీ ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాసంస్థలు దాని చుట్టుపక్కల చిన్నచిన్న షాపుల్లో గంజాయి ఇతర మాదకద్రవ్యాలు అమ్ముతూ విద్యార్థుల్ని యువతను డ్రగ్స్‌కు బానిసలను చేస్తున్నారన్నారు. డ్రగ్స్, గంజాయికి పలుషాపులు అడ్డాలుగా మారాయన్నారు. రైల్వే స్టేషన్, బస్ స్టేషన్ పరిసర ప్రాంతాలు, మారుమూల శివారు ప్రాంతాల్లో గంజాయి డ్రగ్స్ విరివిగా లభ్యమవుతూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందన్నారు. విద్యాసంస్థల దాని చుట్టూ పరిసర ప్రాంతాల్లో నిఘా చేపట్టాలని కోరారు. గంజాయి డ్రగ్స్ అమ్ముతున్న పాత్రధారులను, సూత్రధారులను అరెస్టు చేసి, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

వరిలో తడి, పొడి సాగుపై అవగాహన

నవతెలంగాణ-కమ్మర్ పల్లి

వేల్పూర్ మండలం మోతే గ్రామంలోని రైతు వేదిక భవనంలో శుక్రవారం డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వరిలో తడి, పొడి సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యవసాయ విస్తీర్ణ అధికారి షబ్బీర్ రైతులకు అవగాహన కల్పించి, మాట్లాడారు. నీటిని ఆదా చేసుకునే ఈ పద్ధతిని రైతులు అలవర్చుకుంటే బాగుంటుందని తెలిపారు. వరిలో కలుపు తొలగించుకున్న తర్వాత పొట్ట దశ వరకు ఉన్న సమయంలో ఎక్కువ నీరు అవసరం ఉండదన్నారు. ఈ సమయంలో తడి, పొడి విధానం పాటించాలని రైతులకు సూచించారు. దీనివల్ల నీరు వృధా అవ్వకుండా యాసంగిలో చివరి దశకు నీరు పొలానికి అందించవచ్చు అన్నారు. ఈ పద్ధతిని పాటిస్తే దోమపోటును కూడా నివారించవచ్చన్నారు. తద్వారా వరి సాగులో అధిక దిగుబడి పొందవచ్చని రైతులకు సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ కమ్యూనిటీ ఫెసిలిటేటర్ చింత శ్రీనివాస్, ఫౌండేషన్ ప్రతినిధులు మహేందర్, సన్నుత్నా, రైతులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఎంపీడీవో చింత రాజ శ్రీనివాస్



నవతెలంగాణ-కమ్మర్ పల్లి

అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భిణీలు, బాధితులు, చిన్నారులకు ప్రభుత్వం పౌష్టికాహారాన్ని అందిస్తుందని, లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో చింత రాజ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రాన్ని ఆయన తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అంగన్వాడి కేంద్రానికి వచ్చే చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించాలని సిబ్బందికి సూచించారు. బియ్యం, పప్పు, నూనె, పాలు, కోడిగుడ్లను పరిశీలించారు. వండి సిద్ధం చేసిన ఆహార పదార్థాలను తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భిణీలు, బాధితులకు ప్రభుత్వం నాణ్యమైన పోషకాలతో కూడిన పౌష్టికాహారాన్ని అందిస్తుందని తెలిపారు. మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. అంగన్వాడి కేంద్రంలోని పరిసరాలను చెత్తా చెదారం తొలగించి పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్యను అందించడంద్వారా అంగన్వాడి కేంద్రాలకు రావడానికి అలవాటు పడతారన్నారు. కేంద్రానికి వచ్చే చిన్నారుల పట్ల తగు జాగ్రత్తలు పాటించాలని సిబ్బందికి సూచించారు.

పాఠశాలల్లో సంక్రాంతి సంబురాలు

- రంగోలి పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థినులు
- గాలిపటాలు ఎగురవేసిన విద్యార్థులు
- సంక్రాంతి ప్రాధాన్యతను తెలిపిన ఉపాధ్యాయులు

నవతెలంగాణ-విలేకరుల బృందం

నిజామాబాద్ సిటీ: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల కోటగల్లిలో విద్యార్థులకు సంక్రాంతి సందర్భంగా రంగోలి పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా అందంగా ముగ్గులు విద్యార్థులను సెలెక్ట్ చేసి వారికి బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు బి.మల్లేశం, గంగాధర్, శ్రీహరి సురేష్, శైలేష్, గంగా కిషన్, మోహన్, శ్రీలక్ష్మి, శాంతాబాయి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాలలో..

కమ్మర్‌పల్లి: మండలంలోని ఉప్లూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం సంక్రాంతి సంబురాలు ఘనంగా నిర్వహించారు. సంబురాలలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు సంక్రాంతి విశిష్టతను చాటిచెప్పే ముగ్గుల పోటీలను నిర్వహించారు. బాలికలు ఉత్సాహంగా పాల్గొని పాఠశాల వరండాలో అందమైన రంగురంగుల ముగ్గులను వేశారు. విద్యార్థులందరు ఉల్లాసంగా పాఠశాల ఆవరణలో గాలి పటాల్ని ఎగురవేసి సంబురంగా వేడుకలను జరుపుకున్నారు. ఉపాధ్యాయులు విదార్థులకు సంక్రాంతి విషష్టతను వివరిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ముగ్గుల పోటీల్లో విజేతలైన బాలికలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గిరిధర్, ఉపాధ్యాయులు మాసం శ్రీనివాస్ గౌడ్, సుమలత, శిరీష, తదితరులు పాల్గొన్నారు.

బుస్సాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ముగ్గుల పోటీలు

మెండోర : మండలంలోని బుస్సాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఫుడ్ ఫెస్టివల్, ముగ్గుల పోటీలు నిర్వహించారు. విద్యార్థినులు ఈ పోటీలలో ఉత్సాహంగా పాల్గొని ఆకర్షణీయమైన ముగ్గులు వేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయినులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.



నలంద పాఠశాలలో..

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణ పరిధిలోని మామిడిపల్లిలోగల నలంద హైస్కూల్‌లో శుక్రవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ సాగర్, కరస్పాండెంట్ ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం సూర్యుడు ధనస్సు రాశి నుండి మకర రాశిలోకి ప్రవేశించడంతో మకర సంక్రమణ ప్రారంభ మవుతుందన్నారు. ఆనాటి నుంచి వాతవరణంలో మార్పులు సంభవించి "చలి తగ్గు ముఖం పడుతుందని తెలిపారు. మకరరాశిలోకి సూర్యుడు ప్రవేశించడాన్ని ఉత్తరాయణం అంటారని, ఈసమయంలో పంటల సమృద్ధిగా పండటంతో రైతులు సంతోసంలో భోగి, మకర సంక్రాంతి కనుమ పండుగను చేసుకుంటారన్నారు. నూతన వస్త్రాలంకారణ చేసి పిండివంటలు చేసుకుంటారని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు సూమారు 100 వరకు అందంగా చూడ ముచ్చటగా ముగ్గులు వేశారు గెలిచిన వారికీ మొదటి మూడు బహుమతులు అందజేశారు. విద్యార్థులు గాలి పటాలు ఎగరవేశారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొని విజయ వంతం చేశారు.

శాంభవి హైస్కూల్లో..

నవతెలంగాణ-బాల్కొండ



మండల కేంద్రంలోని శాంభవి హైస్కూల్లో శుక్రవారం సంక్రాంతి పర్వదిన సంబరాలు అంబరాన్ని తాకేలా నిర్వహించారు. ల విద్యార్థులు పతంగులను తయారుచేసి ఎగురవేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థినిలు రంగురంగుల ముగ్గులను వేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం బహుమతులను అందించారు. పండుగ సాంప్రదాయం ఉట్టిపడేలా విద్యార్థులు వస్త్రధారణలో అలరించారు. కార్యక్రమంలో చైర్మన్ బొట్ల మధుసూదన్ రాజు, కరస్పాండెంట్ బొట్ల రవీణ్ ప్రసాద్, ప్రిన్సిపల్ బొట్ల ఇంద్రాణి, వైస్ ప్రిన్సిపల్ బొట్ల మంజుల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నియోలిటిల్‌ఫ్లవర్ స్కూల్లో సంక్రాంతి సంబరాలు

నవతెలంగాణ-నందిపేట్



నియోలిటిల్‌ఫ్లవర్ స్కూల్లో

మండలకేంద్రంలోని నియో లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో శుక్రవారం సంక్రాంతి పండుగ సందర్భంగా సంక్రాంతి సంబరాలు చేసుకున్నారు. సంక్రాంతి పండుగ విశిష్టత గురించి విద్యార్థులకు వివరించారు. చిన్నపిల్లలకు భోగి పండ్లు కార్యక్రమం చేపట్టారు. బాలికలు ముగ్గులు వేయగా బాలురు గాలిపటాలు ఎగురవేశారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అరుణ్, ప్రిన్సిపాల్ రవి కిరణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



హోలీ ట్రినిటిస్కూల్లో ..

హోలీ ట్రినిటీ స్కూల్లో సంక్రాంతి వేడుకలు విద్యార్థులు సంతోషంగా జరుపుకున్నారు. కరస్పాండెంట్ ప్రేమ్ సాగర్, ప్రిన్సిపాల్ కె.ఉజ్వల, టీచర్స్ పాల్గొన్నారు



నాలేశ్వర్ పాఠశాలలో...

నవతెలంగాణ-నవీపేట్

మండలంలోని నాలేశ్వర్ ప్రాథమిక పాఠశాలలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని శుక్రవారం సంబరాలు చేసుకున్నారు. సంక్రాంతి ముగ్గులు వేసి, గంగిరెద్దుల డు డు బసవన్నలతో విద్యార్థులు అలరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సరీన్, ప్రధానోపాధ్యాయులు శ్రీ దీప్, కాంగ్రెస్ యూత్ మండల అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, విడిసి సభ్యులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లిటిల్ ఫ్లవర్‌లో..

నవతెలంగాణ-భీంగల్‌రూరల్



సంక్రాంతి పర్వదినం సందర్భంగా శుక్రవారం భీంగల్ పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో చిన్నారులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విద్యార్థులు గాలిపటాలు ఎగురవేసి ఆహుతులను అలరించారు. గాలి పటాలను చేతులు తెగడం వంటి ప్రమాదాలు జరుగకుండా చైనా దారాలతో కాకుండా దేశవాళీ దారాలతో మాత్రమే ఎగురవేయాలని పాఠశాల యాజమాన్యం డాక్టర్ షఫీ ఈ సందర్భంగా సూచించారు. అనంతరం ముగ్గుల పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థినులకు కరెస్పాండెంట్ డాక్టర్ షఫీ వరుసగా మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ సన, ప్రిన్సిపాల్ రాధా కృష్ణన్ నాయర్, ప్రైమరీ ఇంచార్జి బిను, ఏ ఓ ప్రకాష్, పిఈటి ప్రశాంత్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఆచారాలకు, సాంప్రదాయాలకు నిదర్శనం సంక్రాంతి

ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్



ఆచారాలకు సాంప్రదాయాలకు నిదర్శనం సంక్రాంతి పండగ అని ఆల్ ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. పట్టణంలోని బ్రాహ్మణపల్లి ఎక్స్ రోడ్డు ఆల్ ఫోర్స్ నరేంద్ర పాఠశాలలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. ఈ పండగ పల్లె శోభను తలపిస్తుందని, ప్రపంచంలోని పలు దేశాల్లో సంక్రాంతి సంబరాలను ఘనంగా జరుపుకుంటారని అన్నారు కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఆలయాలకు ముక్కోటి శోభ

- ఘనంగా వైకుంఠ ఏకాదశి
- చౌట్‌పల్లి శ్రీ లక్ష్మీనారాయణ ఆలయానికి భక్తుల తాకిడి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి/మోపాల్/డిచ్‌పల్లి

వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా వైష్ణవ ఆలయాలు శోభను సంతరించుకున్నాయి. వేకువ జామునుండే ఆలయాలకు భక్తుల రాక ప్రారంభం అయింది. రాష్ట్రంలో ఉన్న మూడు లక్ష్మీ నారాయణ ఆలయాల్లో ఒక్కటైనా మండలంలోని అత్యంత పురాతనమైన చౌట్ పల్లి లోని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి అర్చనలు విశేషంగా జరిపారు. ఆలయంలో వైకుంఠ ద్వారాన్ని ఉత్తరాభిముఖంగా ఏర్పాటు చేశారు. స్వామి వారి ఉత్సవమూర్తులకు ఆలయ అర్చకులు సముద్రాల అమర్ నాథా చార్యులు పుష్పాలతో అలంకారం చేసి ప్రత్యేక అర్చనలు చేశారు. భక్తులు ఉత్తర ద్వారం గుండా వెళ్లి స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు వైకుంఠ ఏకాదశి ప్రాశస్త్యాన్ని వివరిస్తూ తీర్థ ప్రసాదాలను అందచేశారు. చౌట్‌పల్లితో పాటు మండలంలోని కొనసముందర్, బషీరాబాద్ గ్రామాలలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఆలయాల్లో ఏకాదశి వేడుకలు వైభవంగా జరిగాయి.

నర్సింగ్ పల్లి ఇందూరు తిరుమల ఆలయంలో..



డిచ్‌పల్లి : బెటాలియన్‌లో..

మోపాల్ : మండలంలోని నర్సింగ్‌పల్లి గ్రామంలోని ఇందూరు తిరుమల ఆలయంలో వైకుంఠ ఏకాదశి కనుల విందుగా జరిగింది. ఉదయమే భక్తులు ఆలయానికి రావడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ప్రాత:కాల వేళ స్వామివారు గరుడ వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ మాడ వీధుల్లో భక్తులు స్వామి వారిని గరుడ వాహనంపై ఊరేగించారు. గ్రామస్తులు, చుట్టు పక్కల గ్రామాల ప్రజలు మరియు నిజామాబాద్ నగర ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో ఆలయం భక్తులతో కిటకిటలాడింది. కార్యక్రమంలో ఇందూరు అన్నమయ్య నరసింహారెడ్డి దంపతులు, నరాల సుధాకర్, రాములు, రవీందర్, తదితరులు పాల్గొన్నారు

డిచ్‌పల్లి: డిచ్ పల్లి, ఇందల్ వాయి మండలాల పరిధిలోని అన్ని గ్రామాలలో శుక్రవారం వైకుంఠ ఏకాదశి ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక పోలీస్ 7 బెటాలియన్ లో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం కు కమాండెంట్ పి. సత్యనారాయణ దంపతుల చేతుల మీదగా ఉత్తర ద్వార దర్శనం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందల్ వాయి మండల కేంద్రంలోని తిర్మన్ పల్లిలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద వేకువజామున మహిళలు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా అలయ కమిటీలు సుందరంగా తీర్చిదిద్దారు.

ముగ్గురు దోపిడీ దొంగల అరెస్టు

నవతెలంగాణ-ఆర్మూర్



వివరాలను వెల్లడిస్తున్న ఏసీపీ

పట్టణంలో గోవింద్‌పేట్ ఎక్స్ రోడ్డు మామిడిపల్లి వైన్స్ దుకాణంలో ఇటీవల చోరీ జరిగింది. ఈ కేసును పోలీసులు చేదించారు. శుక్రవారం పట్టణ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలో అదనపు పోలీస్ కమిషనర్ (అడ్మిన్) బస్వా రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదన పు పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. పెర్కిట్ బైపాస్ వద్ద వాహనాల తనిఖీలు చేస్తుండగా ఒక కారులో ముగ్గురు వ్యక్తులు పోలీసులను చూసి పారిపోతుండగా వారిని పట్టుకుని విచారించగా చోరీ చేసినట్టు ఒప్పుకున్నారని చెప్పారు. వీరి వద్ద నుండి ఒక కారు, రెండు పల్సర్ బైకులు, 2000 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరిని పట్టుకొని విచారించగా బాల్కొండ, మెట్పల్లి, జగిత్యాల, కోరుట్ల, మామునూర్, ఇబ్రహీంపట్నం, మరిపెడ, డిచ్‌పల్లి పిఎస్ పరిధిలలో జరిగిన దొంగతనాలను ఒప్పుకున్నారని తెలిపారు.

హత్య కేసులో ముగ్గురు నేరస్తులు అరెస్టు..

పట్టణంలోని టీచర్స్ కాలనీలో ఇటీవల జరిగిన హత్య కేసులో ముగ్గురు నేరస్తులను అరెస్టు చేసినట్లు అదనపు పోలీస్ కమిషనర్ (అడ్మిన్) బస్వా రెడ్డి వెల్లడించారు. నేరస్తులను శుక్రవారం ధోబిఘాట్ దగ్గర పట్టుకున్నామన్నారు. వారిని విచరించగా నేరాన్ని ఒప్పుకున్నారని చెప్పారు. కేసును చేదించిన పోలీసులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏసీ పి వెంకటేశ్వర్ రెడ్డి, స్టేషన్ హౌస్ ఆఫీసర్ సత్యనారాయణ , ఎస్సైలు మహేష్, గోవింద్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

క్యూఆర్ కోడ్ ద్వారా తమ అభిప్రాయాలను తెలపాలి..

పోలీసుల పనితీరు ఏ విధంగా ఉందో తెలుసుకునేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా పోలీస్ స్టేషన్లలో సిటిజన్ ఫీడ్ బ్యాక్ కోసం క్యూఆర్ కోడ్ ప్రవేశపెట్టిందని అదనపు పోలీస్ కమిషనర్ (అడ్మిన్) బస్వా రెడ్డి అన్నారు. పోలీసుల పనిని గుర్తించి క్యూఆర్ కోడ్ ద్వారా తమ అభిప్రాయాలను తెలపాలన్నారు.. పోలీసుల పనితీరు మెరుగుపరిచే విధంగా జెన్యూన్ ఫీడ్ బ్యాక్ ఇవ్వాలన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పండగ సందర్భంగా ఊరిల్లేవారు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కామారెడ్డి
శనివారం | జనవరి 11, 2024 | www.navatelangana.com

చేపల వేటకు వెళ్లి యువకుని గల్లంతు

నవతెలంగాణ-రామారెడ్డి

చేపల వేటకు వెళ్లి ఒకరు గల్లంతైన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని బట్టు తండాకు చెందిన రామావత్ రవి (28) అనే యువకుడు శుక్రవారం దామర చెరువులో చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో గల్లంతయ్యాడు. ఆయన కోసం గ్రామస్తులు గాలింపు చర్యలు చేపట్టగా, చీకటి పడటంతో గాలింపు చర్యలను నిలిపివేశారు. తిరిగి ఉదయం గాలింపు చర్యలు చేపట్టనున్నట్లు గ్రామస్తులు తెలిపారు. రవికి ఇద్దరు భార్యలు, పిల్లలు ఉన్నారు. ఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించారు.


యువకుడి కోసం గాలింపు

అప్పుల బాధతో యువకుడు ఆత్మహత్య

- రాజంపేట్ మండలంలోని అర్గొండ గ్రామంలో ఘటన

నవతెలంగాణ-భిక్కనూర్(రాజంపేట్)

అప్పుల బాధతో యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన రాజంపేట్ మండలంలోని అర్గొండ గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు, గ్రామస్తులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన రాజశేఖర్ (27) గతంలో జీవనోపాధి కొరకు అప్పులుచేసి గల్ఫ్ దేశాలకు వెళ్లాడు. తిరిగి ఇంటికి వచ్చి హైదరాబాద్‌లో ప్రైవేట్ జాబ్ చేస్తూ జీవిస్తున్నాడు. గతంలో చేసిన అప్పులు తీర్చలేక ఇబ్బందులు పడుతూ గురువారం రాత్రి వ్యవసాయ బావి వద్దకు వెళ్లి వస్తానని చెప్పి ఇంటికి తిరిగి రాలేదు. శుక్రవారం ఉదయం వ్యవసాయ బావి వద్ద చెట్టుకు ఉరేసుకుని కనిపించగా స్థానికులు గమనించి కుటుంబీకులకు, పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పథకాలను ఇంటింటికి తీసుకెళ్లాలి

- గెలుపు కోసం అందరూ కష్టపడి పనిచేయాలి
- సూచించిన కాంగ్రెస్ మండలాధ్యక్షులు
- ఇంటింటికీ వెళ్లి పథకాలపై అవగాహన

నవతెలంగాణ-విలేకరుల బృందం

లింగంపేట్ : కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఇంటింటికి తీసుకెళ్లాలని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు బుర్ర నారాగౌడ్ సూచించారు. శుక్రవారం మండలంలోని నల్లమడ గ్రామంలో గ్రామస్థాయి కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంవత్సర కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు అందేలా ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. ఇంటింటా ప్రచారం నిర్వహించాలని ఆయన కార్యకర్తలకు సూచించారు. రానున్న స్థానిక సంస్థ గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బలపరిచిన అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని అందుకు కార్యకర్తలు కష్టపడి పని చేయాలన్నారు. కార్యక్రమంలో మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ నగేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజు, మండల నాయకులు బైరయ్య, భాస్కర్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగమేష్, సతీష్, మహేష్ గౌడ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి(లింగంపేట్) : ఎల్లారెడ్డి మండలంలోని తిమ్మారెడ్డి గ్రామంలో శుక్రవారం ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ కోఆర్డినేషన్ సభ్యులు మాజీ జడ్పీటీసీ సామెల్, కల్యాణి మాజీ సర్పంచ్ మైదపు శ్రీనివాస్ గడపగడపకూ తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు వివరించారు. అదేవిధంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ గ్రామస్తుల సమావేశంలో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ చేసిందని అన్నారు. జనవరి 26 నుంచి కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా రూ.12 వేలు, భూమిలేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా రూ.12 వేలు అందిస్తుందని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ అపర భగరథుడిలా గ్రామాల్లో ఎక్కడా తాగు నీటి సమస్య ఉండకూడదని ప్రతి గ్రామంలో వెంటనే బోర్లు వేయిస్తున్నారని అన్నారు. సిఎంఆర్ఎఫ్, ఎల్ఓసి చెక్కులు ఇంటి వద్దకే అందిస్తున్నారని వివరించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు జక్కి కిష్టయ్య, హన్మాండ్లు, శ్రీనివాస్‌రెడ్డి, గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.


లింగంపేట్ : ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తున్న నాయకులు

గడపగడపకూ అభివృద్ధిని వివరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

గాంధారి : మండల కేంద్రంలో గాంధారి మండల కో ఆర్డినేషన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను గడపగడపకూ శుక్రవారం ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో గాంధారి మండల కో ఆర్డినేషన్ కమిటీ సభ్యులు తాడ్వాయి సంతోష్, సింగసాని శ్రీనివాస్, కాంగ్రెస్ కమిటీ జిల్లా కార్యదర్శి లైన్ రమేష్, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఆకుల లక్ష్మణ్, నాయకులు సయ్యద్ అల్తాఫ్, నీల రవి, గాంధారి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సంగని బాబా, బోమ్మని బాలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు నీళ్ల రవి, అల్తాఫ్, సరంపల్లి ఈశ్వర్ గౌడ్, ఎంద్రాల గోపాల్, సయ్యద్ హైమద్, సయ్యద్ బషీర్, గడ శంకర్, గాంధారి కాంగ్రెస్ కమిటీ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాల అమలుపై ఇంటింటి ప్రచారం..

రామారెడ్డి : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయిన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వ పథకాలపై ఇంటింటి ప్రచారాన్ని శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, రైతులకు రుణమాఫీ, రూ.500కే గ్యాస్ సిలిండర్, త్వరలో ఇందిరమ్మ ఇల్లు పథకాలను అమలు చేస్తున్నట్లు ప్రజలకు వివరించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు గొల్లపల్లి లక్ష్మాగౌడ్, సొసైటీ వైస్ చైర్మన్, నాయకులు నామాల రవి, బిపేట నర్సింలు, రావుఫ్ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఆశీర్వదించండి..

నాగిరెడ్డిపేట్ : స్థానిక ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని తాండూర్ గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పథకాలను ప్రజలకు వివరించారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్‌రావు చేస్తున్న అభివృద్ధి గురించి వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ సంఘం సభ్యులు రామచంద్రరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస రెడ్డి, తాండూరు సొసైటీ చైర్మన్ గంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటరామిరెడ్డి, విక్రాంత్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కిష్టయ్య సంజీవులు, తదితరులు పాల్గొన్నారు.


గాంధారిలో..


రామారెడ్డిలో..


నాగిరెడ్డిపేట్‌లో..

బాధితుడికి చెక్కు అందజేసిన బీఆర్ఎస్ నాయకులు


చెక్కును అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-గాంధారి

మండలంలోని పెద్దపొతంగల్ గ్రామానికి చెందిన సీతాయిపల్లి సాయిలుకు రూ.1,50,000 ఎల్వోసీ చెక్కును ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ సహకారంతో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సహాయనిధి ద్వారా నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితునికి గాంధారి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రెడ్డి రాజులు, సీనియర్ నాయకులు నాగ్లూర్ గ్రామ బిఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు నాగ్లూర్ సాయిలు చెక్కు అందజేశారు. అనంతరం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను గాంధారి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రెడ్డి రాజులు, సీనియర్ నాయకులు నాగ్లూర్ సాయిలు మర్యాదపూర్వకంగా కలిశారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ


చెక్కులు పంపిణీ చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసినట్లు వర్కింగ్ ప్రెసిడెంట్ జంగం నరేందర్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. వివిధ కుటుంబాలకు చెందిన కొందరు వివిధ వ్యాధుల బారినపడి చికిత్స చేసుకోగా.. ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు చొరవ తీసుకొని కుటుంబాలకు సహాయం అందించేందుకు సీఎం సహాయ నిధి నుంచి నిధులు తెచ్చారని బాధిత కుటుంబాలకు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గైని శివాజీ, రాజేశ్వర్‌రెడ్డి, నర్సారెడ్డి, గ్రామ కార్యకర్తలు తదితరులున్నారు.

రుద్రాక్షల పంపిణీ

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి పట్టణంలోని మున్సిపల్ పరిధిలో శ్రీదేవి భూదేవి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం గ్రామం లింగాపురంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా కాశీ నుంచి 1100 పంచముఖి రుద్రాక్షలను కోడిప్యాక సాయిరాం కల్కి నగర్ శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 11వ వార్డ్ కౌన్సిలర్ కాసర్ల శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొమిరెడ్డి పెద్ద నారాయణ, ఆలయ కమిటీ సభ్యులు, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చైనా మాంజ అమ్మితే కేసులు

ఎస్సై భువనేశ్వర్

నవతెలంగాణ-జుక్కల్

చైనా మాంజలు అమ్మితే కేసులు నమోదు చేస్తామని ఎస్సై భువనేశ్వర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పతంగుల దుకాణంలో తనిఖీలు చేపట్టారు దుకాణ యజమానులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌కు తరలిన రైతులు


కలెక్టరేట్‌కు తరలుతున్న రైతులు

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు శుక్రవారం కలెక్టరేట్‌కు తరలివెళ్లినట్టు సొసైటీ చైర్మన్ నల్లవెల్లి కపిల్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ముదాం నరసింహులు తెలిపారు. రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ కాలేదని ప్రతి రైతుకు బే షరతుగా రుణమాఫీ చేయాలని, కల్లిబొల్లి మాటలతో హామీలు ఇచ్చి మర్చిపోయిందని అధికారం చేపట్టి సంవత్సరం గడిచిపోయినప్పటికీ అమలు చేయలేదని కోరుతూ పాత బస్టాండ్ నుండి కామారెడ్డి వరకు పాదయాత్రగా తరలి కలెక్టర్‌కు మెమోరాండం అందజేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంగారెడ్డి, సాయి రెడ్డి, రాము, సంజీవరెడ్డి, సాయిరెడ్డి, రమేష్ రావు, ప్రభాకర్ రెడ్డి వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ మోసాల నివారణపై అవగాహన

నవతెలంగాణ-భిక్కనూర్(రాజంపేట్)

రాజంపేట్ మండలంలోని అర్గొండ గ్రామంలో శుక్రవారం సిఎఫ్ఎల్ (ఎస్.ఎస్.టి) స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సైబర్ మోసాలపై అవగాహన కార్యక్రమాన్ని గ్రామస్తులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ పథకాలైన పి.ఎం.ఎస్.బి.వై, పి.ఎం.జె.జె.బి.వై, బ్యాంకింగ్ సేవలు, ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. సైబర్ నేరాలపై ప్రజలు జాగ్రత్తలు పాటించాలని, అపరిచితులు ఫోన్‌చేసి బ్యాంకు, ఆధార్, పాన్‌కార్డ్ వివరాలు తెలియజేయాలని కోరితే ఎలాంటి సమాచారం ఇవ్వకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐకెపి సీసీలు సాయిలు, ఎస్ఎస్‌టి స్వచ్ఛంద సంస్థ జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస్, కౌన్సిలర్లు రాజు, ఆనంద్‌రెడ్డి, వీవోఏ ఇందిరా, గ్రామస్తులు పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు సహకరించాలి



ఎస్ఐని సన్మానిస్తున్న నాయకులు

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలో శాంతి భద్రతల కోసం ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, యువకులు పోలీసులకు సహకరించాలని ఎస్సై ఆంజనేయులు తెలిపారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో నూతనంగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన ఎస్సై ఆంజనేయులును బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు రమేష్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి తిరుమలేష్, మహిళా మోర్చా అధ్యక్షురాలు లక్ష్మి, ప్రమీల, జిల్లా కార్యవర్గ సభ్యులు రమేష్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, ఎస్సీ మోర్చా అధ్యక్షులు రాకేష్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పీఎం కిసాన్ యోజన పథకానికి పేర్లు నమోదు చేసుకోండి

నవతెలంగాణ-మద్నూర్

మద్నూర్ ఏఈఓ క్లస్టర్ పరిధిలో గల మద్నూర్, అవల్‌గావ్, వాడే, ఫత్తేపూర్ గ్రామ శివారు పెండింగ్ రైతులు పీఎం కిసాన్ యోజన పథకానికి తమ పేర్లను నమోదు చేసుకోవాలని మద్నూర్ ఏఈఓ సౌమ్య శుక్రవారం సూచించారు. ఈ మూడు గ్రామ శివారు పరిధిలోని 40 మంది రైతులు పీఎం కిసాన్ యోజన పథకానికి తమ పేర్లు నమోదు చేసుకోకుండా పెండింగ్‌లో ఉన్నట్లు గుర్తించారు.

ఘనంగా ప్రపంచ హిందీ భాషా దినోత్సవం

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని జంగంపల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ భాషా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన టిఎల్ఎం ప్రాజెక్టును విద్యార్థులు ప్రదర్శించారు. విద్యార్థులకు ఉపన్యాస, క్విజ్ పోటీలు నిర్వహించి ప్రముఖ వ్యాపారవేత్త, సంఘ సేవకులు తిమ్మయ్య గారి సుభాష్ రెడ్డి ఆధ్వర్యంలో సార్గ నవీన్ బహుమతులు విద్యార్థులకు అందజేశారు. అనంతరం హిందీ భాష ఉపాధ్యాయులు గఫూర్ శిక్షక్ మాట్లాడుతూ.. హిందీ భాషా భారతదేశాన్ని దాటి ప్రపంచ వేదికపై తన మధురతను చాటుతుందని, విశ్వభాషగా హిందీ ప్రత్యేక గుర్తింపు పొందిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేంద్రప్రసాద్, ఉపాధ్యాయులు లింబాద్రి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.


హిందీ భాషా దినోత్సవంలో పాల్గొన్న పలువురు

సంపాదనలో పొదుపు తప్పనిసరి

- జిల్లా మేనేజర్ రజనీకాంత్
- కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో జనసురక్ష క్యాంపు

నవతెలంగాణ-లింగంపేట్

ప్రజలు సంపాదించిన సంపాదనలో కొంత మేరకు పొదుపు చేసుకోవాలని జిల్లా మేనేజర్ రజనీకాంత్ అన్నారు. శుక్రవారం మండలంలోని నల్లమడుగు తాండలో సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్‌ఫర్మేషన్ స్వచ్ఛంధ సంస్థ, కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో జనసురక్ష క్యాంపును నిర్వహించారు. అనంతరం కామారెడ్డి జిల్లా లీడ్ డిస్టిక్ మేనేజర్ రవికాంత్ మాట్లాడుతూ.. గ్రామంలోని ప్రజలందరూ, మనం సంపాదించే సంపాదనలో కొంత మొత్తాన్ని, మన, మన పిల్లల భవిష్యత్తు కోసం పొదుపు చేయాలని ఆయన అన్నారు. ప్రైవేటు పెట్టుబడి సంస్థలలో కాకుండా, బ్యాంకులలో పొదుపు చేయాలని, బ్యాంకులలో పొదుపు చేయాలంటే మనకు బ్యాంకు ఖాతా ఉండాలని మన ఖాతాను మనం సక్రమంగా వాడితే బ్యాంకు నుంచి మనం సూక్ష్మ రుణాలను పొందవచ్చని తెలిపారు. వీటి ద్వారా మన కుటుంబ ఆర్థిక స్థితిగతులను మెరుగుపరుచుకోవచ్చునని వివరించారు. ఏటీఎం వాడకం గురించి అందరూ తెలుసుకోవాలని, ప్రజాప్రయోజిత పథకాలైన అటల్ పెన్షన్ యోజన, సుకన్య సమృద్ధి యోజన పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవటం ద్వారా మనం ఉన్నా లేకున్నా మన కుటుంబానికి ఒక ఆర్థిక భరోసాగా ఉంటాయని తెలిపారు. బ్యాంకులో అందించే సేవలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో లింగంపేట్, ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట్ మండలాల్లోని కౌన్సిలర్లు మన్నె కృష్ణ, లక్ష్మణ్, మాజీ సర్పంచ్ రవదర్ నాయక్, గణేష్, దేవి సింగ్, మోహన్, జవహర్‌లాల్ చందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న జిల్లా మేనేజర్

రోడ్డు భద్రత అందరి బాధ్యత

- ఎస్ఐ మహేందర్

నవతెలంగాణ-పెద్దకొడప్గల్

రోడ్డు భద్రత అందరి బాధ్యత అని ఎస్ఐ మహేందర్ అన్నారు. శుక్రవారం మండలంలోని అంజనీ గేటు వద్ద ఎస్సై మహేందర్, నేషనల్ హైవే అధికారుల ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోడ్డు భద్రత మనందరి బాధ్యత అని అన్నారు. రోడ్డు నిబంధనలపై ప్రతి ఒక్కరికీ అవగాహన పెంపొందించడం కోసమే ప్రతి ఏడాది రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా పోలీసు, సయుక్తంగా నిర్వహిస్తున్నామని హెల్మెట్ ధరించక పోవడం, అతివేగం, నిర్లక్ష్యం, మద్యం సేవించి, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ఒక సెల్‌ఫోన్ కొంటేనే దానికి సురక్షితంగా కవర్ వేస్తున్నామని, కానీ మనిషికి విలువయ్యే తలకు మాత్రం హెల్మెట్ ధరించడం లేదని అన్నారు. ఒక చిన్న సెల్‌ఫోన్‌కు ఇస్తున్న ప్రాధాన్యత.. మనిషి ప్రాణానికి ఇవ్వట్లేదని చెప్పారు. ఈ కాలంలో సెల్‌ఫోన్ కొంటే కూడా దానికి ఇన్సూరెన్స్ కడుతున్నామని, కానీ వాహనాలకు మాత్రం ఇన్సూరెన్స్ చేయించుకోవడం లేదని తెలిపారు. వాహనాలకు ఇన్సూరెన్స్ గనక ఉంటే ప్రమాదాలు జరిగినప్పుడు బీమా వర్తిస్తుందని, ప్రతి ఒక్కరూ వాహనాలకు ఇన్సూరెన్స్ ఏర్పాటు చేసుకుని, వాహనదారులు ప్రతి ఒక్కరూ భద్రతా ప్రమాణాలు పాటించి క్షేమంగా ఇంటికి చేరుకోవాలని వాహనదారులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో హైవే ఆక్సిడెంట్ మేనేజర్ సౌర ప్రతాప్‌సింగ్, పోలీస్ సిబ్బంది జైలెసింగ్, అంజి, శ్రీనివాస్, సంజురెడ్డి, జైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ మహేందర్

ప్రైవేట్ పాఠశాలలు తనిఖీ చేసిన మండల విద్యాధికారి

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

మండల కేంద్రంలో గల ప్రైవేట్ పాఠశాలలను శుక్రవారం మండల విద్యాధికారి భాస్కర్‌రెడ్డి శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు కథల రూపంలో పాఠాలు బోధించాలన్నారు. విద్యార్థులను ఒత్తిడి లేకుండా విద్యాబోధన బోధించాలన్నారు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా విద్యార్థులను దండించే అధికారం లేదన్నారు. ఆయన వెంట సిఆర్‌పి రాజయ్య ఉన్నారు.


మాట్లాడుతున్న ఎంఈవో

ప్రిన్సిపాల్స్ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజమాబాద్ జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాల ల ప్రిన్సిపాల్ ల సంఘం 2025 సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమాలపూడి రవి కుమార్ శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాళ్ల సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్ర విఠల్, జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.



తిరుమల శ్రీవారిని దర్శించుకున్న అర్బన్ ఎమ్మెల్యే

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

వైకుంఠ ఏకాదశి, ముక్కోటి ఏకాదశి సందర్భంగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ శుక్రవారం తిరుమల తిరుపతిలో వెంకటేశ్వర స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలుగు ప్రజలందరు భక్తి, శ్రద్ధలతో పవిత్రంగా ఈ వైకుంఠ ఏకాదశి పండుగను జరుపుకుంటారని అన్నారు, తెలుగురాష్ట్రాల్లోని ప్రజలందరు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో సంతోషంగా ఉండేలా ఆశీర్వదించాలని వేడుకున్నట్లు తెలుపుతు వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు.



జాతీయ సాఫ్ట్ బాల్ పోటీల్లో రాణించిన నిత్యశ్రీకి సన్మానం



విద్యార్థిని అభినందిస్తున్న ఎంఈవో, ఉపాధ్యాయులు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

ఈనెల 5 నుండి 9 వరకు ఛత్రపతి శివాజీ స్టేడియం, జల్గావ్, మహారాష్ట్రలో జరిగిన 68వ స్కూల్ గేమ్స్ జాతీయ సాఫ్ట్ బాల్ పోటీల్లో జిల్లా పరిషత్ హైస్కూల్ తొర్లికొండ విద్యార్థిని సాంబార్ నిత్యశ్రీ కాంస్య పతకం అందుకుంది. ఈమేరకు శుక్రవారం పాఠశాలకు విచ్చేసిన సందర్భంగా సాంబార్ నిత్యశ్రీని ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి ఎం.శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. తెలంగాణ రాష్ట్ర జట్టుకు కోచ్ గా వ్యవహరించిన పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మర్కంటి గంగా మోహన్ ను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని తల్లిదండ్రులు పాల్గొన్నారు

డ్రంకన్‌డ్రైవ్లో పట్టుబడిన నలుగురికి జైలుశిక్ష

- 16 మందికి జరిమానా

నవతెలంగాణ-కంఠేశ్వర్

డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన నలుగురికి జర శిక్ష పడిందని,, 16 మందికి జరిమానా విధించామని ట్రాఫిక్ సిఐ ప్రసాద్ శుక్రవారం తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపిన 20 మందికి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ పి.ప్రసాద్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆవరణంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. అనంతరం సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్జహాన్ ముందు హాజరుపరచగా 16 మందికి 25,500 రూపాయలు జరిమాన విధించారు. కంటేశ్వర్ కు చెందిన ఎండి సలీం, వర్ని కి చెందిన ఎస్ సంతోష్, వినాయక్ నగర్ కు చెందిన బి సంతోష్ కు రెండు రోజుల జైలు శిక్ష, గంజి ప్రాంతానికి చెందిన కమల్ సింగ్ వ్యక్తికి ఒకరోజు జైలు శిక్ష పడిందని సీఐ తెలిపారు.

శబరిమల బయలుదేరిన అయ్యప్పస్వాములు



నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి శ్రీ అనంత ఆంజనేయస్వామి దేవాలయం నుండి శుక్రవారం అయ్యప్ప మాలదారులు శబరిమల బయలుదేరినారు. 18 సంవత్సరాలు మాలాధారణ పూర్తి చేసుకున్న గురు స్వామి వద్ద శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కన్నె స్వాములు లిల్లీపుట్ రామకృష్ణ, ప్రశాంత్, నలంద ప్రసాద్, నితిన్, యోగిత రెడ్డి, స్వామి, టింకు, భార్గవ్, తదితర స్వాములు శబరిమల బయలుదేరారు.

క్రీడా దుస్తుల వితరణ



క్రీడాదుస్తులు అందజేస్తున్న నల్ల గంగాధర్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని కోనాపూర్ గ్రామానికి చెందిన క్రీడాకారులకు అదే గ్రామానికి చెందిన నల్ల గంగాధర్ క్రీడా దుస్తులను వితరణ చేశారు. శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామానికి చెందిన పలువురు క్రీడాకారులకు ఆయన క్రీడ దుస్తులను అందించారు. జగిత్యాల జిల్లా కథలపూర్ మండలం ఊట్పల్లిలో జరుగుతున్న ఉమ్మడి కరీంనగర్, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల వాలీబాల్ జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటున్న గ్రామానికి చెందిన క్రీడాకారులకు నల్ల గంగాధర్ క్రీడా దుస్తులను వితరణ చేశారు. ఈ సందర్భంగా దాత నల్ల గంగాధర్ మాట్లాడుతూ కరీంనగర్, నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల వాలీబాల్ జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటున్న గ్రామానికి చెందిన క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మొదటి స్థానం సాధించేందుకు కృషి చేయాలి అన్నారు. జిల్లా స్థాయి క్రీడల్లో క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించడం ద్వారా కోనాపూర్ గ్రామ ఖ్యాతిని నిలబెట్టాలని ఆకాంక్షించారు.

5, 6, 9వ తరగతులలో ఖాళీల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

5, 6, 9వ తరగతులలో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల సుద్దపల్లి ప్రిన్సిపల్ నళిని శుక్రవారం తెలిపారు. 2025- 26 సంవత్సరానికి గాను ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ గురుకులాల్లో 5 వ తరగతి ప్రవేశానికి ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో 6 వ తరగతి నుండి 9వ తరగతులలో ఖాళీల కొరకు ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. టిజిఎస్‌అర్‌ఈఐఎస్ గౌలిదొడ్డి అలుగునూరు సిఓఈలలో 9 వ తరగతి ప్రవేశానికి, టిఓటి బిల్లు అర్‌ఈఐఎస్ ఖమ్మం, పరిగి ఎస్‌ఓఈలలో 8వ తరగతి ప్రవేశానికి, టిజిఎస్‌డబ్ల్యూఅర్ ఈఐఎస్ రూక్మాపూర్ సైనిక్ స్కూల్, మల్కాజ్ గిరి ఫైన్ అర్ట్స్ స్కూల్లో https://tycet.cgg.gov.in ద్వారా ఆన్లైలో మాత్రమే దరఖాస్తులను సమర్పించాల్సి ఉంటుందని వివరించారు. దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేది- 01 ఫిబ్రవరి, పరీక్ష 23 ఫిబ్రవరి 11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించ బడుతుందని పేర్కొన్నారు. అప్లై చేసుకోవడానికి కావలసినవి కులం సర్టిఫికెట్, ఆదాయం సర్టిఫికెట్, ఆధార్ కార్డు, బర్త్ సర్టిఫికెట్, ఐదు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు ఉండాలని సూచించారు. సర్టిపికెట్ సత్వర జారీ కొరకు జిల్లా కలెక్టరేట్‌లో సహాయ కేంద్రం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఏర్పాటు చేశారని తెలిపారు.

ఇంటర్‌లో ఉత్తీర్ణతాశాతం పెంచాలి

- ప్రత్యేక అధికారి దాసరి ఒడ్డెన్న
- భీంగల్ ప్రభుత్వ కళాశాల సందర్శన

నవతెలంగాణ-భీంగల్ రూరల్

భీంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను ప్రత్యేక అధికారి దాసరి ఒడ్డెన్న శుక్రవారం సందర్శించి తనిఖీ చేశారు. అన్ని తరగతి గదులను తనిఖీ చేస్తూ విద్యార్థుల నుండి అనేక ప్రశ్నలకు సమాధానాలను రాబట్టి వారి ఉత్తీర్ణతకు సూచనలను అందించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ జైపాల్‌రెడ్డితోపాటు అధ్యాపక బృందంతో చిన్నపాటి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా ప్రతి గ్రూపు అధ్యాపకులను విద్యార్థుల యొక్క ఉత్తీర్ణత శాతం పెంచటంకోసం యాక్షన్ ప్లాన్‌కు సంబంధించిన అంశాలను ఎలా అమలు చేస్తున్నారని ప్రశ్నించి సమాధానాలను రాబట్టారు. మార్చ్‌లో జరిగే ఐపిఈ పరీక్షల్లో అనుకున్న దానికంటే ఎక్కువగా ఉత్తీర్ణశాతం రావాలని, ఉత్తీర్ణతా శాతం ఎలా పెంచాలో కూడా సూచనలు చేశారు. ప్రాక్టికల్‌కు సంబంధించిన విషయాలపై సైన్స్ అధ్యాపకులను ప్రశ్నించి, వారి వద్ద నుండి సమాధానాలను రాబట్టుకున్నారు. కళాశాలకు రాని విద్యార్థులను కళాశాలకు రప్పించి వారికి ప్రత్యేక తరగతులను నిర్వహించాలని సూచించారు విద్యార్థుల ఉత్తీర్ణతశాతం తక్కువగా వచ్చినట్లయితే బోర్డు అధికారులు కఠినమైన చర్యలు తీసుకుంటారని తెలియజేశారు. అనంతరము కళాశాల విద్యార్థుల రిజిస్టర్ లను, టీచింగ్ డైరీలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జయపాల్ రెడ్డి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.



మాట్లాడున్న ప్రత్యేక అధికారి

నాట్య ప్రదర్శనలో కృష్ణవేణి విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-బాల్కొండ

హైదరాబాద్ రవీంద్రభారతి లో ఈనెల 4,5 వ తేదీన నిర్వహించిన సంబరాలలో బాల్కొండ మండల కేంద్రం లోని కృష్ణవేణి ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినిల గ్రూప్ నాట్య ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ విజయ్ కార్తన్ తెలిపారు. నాట్యచార్యులు కుమారి గుజరాతి స్వాతి నేతృతంలో విద్యార్థినుల మేక కిర్తన, అగ్రతి స్వతిక, సహస్ర, నిత్యాధ్యశ్రీ, మిథున, శివాసాహస్ర, జిగిషా, దుర్గ భవాని, అన్విక గ్రూప్ నాట్య ప్రదర్శనలు చేశారు. శుక్రవారం పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులను పాఠశాల డైరెక్టర్లు కోటగిరి భాను చందర్, ఆకుల లక్ష్మణ్, ప్రిన్సిపాల్ విజయ్ కర్తన్, పర్యవేక్షకులు బి. రాజేందర్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.



విద్యార్థులను అభినందసిత్తున్న డైరెక్టర్లు, ఉపాధ్యాయులు

రజకుల పట్ల అవహేళనగా మాట్లాడితే సహించేదిలేదు

- మండల రజక సంఘం నాయకుడు జగడం పోషన్న

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

రజకులపై ఎవరైనా అవహేళనగా మాట్లాడితే సహించేది లేదని మండల రజక సంఘం నాయకుడు జగడం పోషన్న అన్నారు. మండల కేంద్రంలోని రజక కమ్యూనిటీ హాల్ వద్ద మండల రజకులతో సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద రజక నాయకులు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా మహిళా రజక సంఘం నాయకులు జగడం పోషన్న మాట్లాడుతూ.. సినిమారంగానికి చెందిన చిట్టిబాబు బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు. లేకపోతే ఆందోళనలు తప్పవన్నారు. కార్యక్రమంలో జగడం పోశన్న, అభిమన్యు ,భూషణ్, శ్రావణ్, వెంకటేష్, సురేష్, నవీన్, తరుణ్, మోహన్, వెంకటేష్, అచ్చ భాస్కర్, వివిధ గ్రామాల కుల పెద్దలు పాల్గొన్నారు.

ఈసీ నిర్ణయాలు ఎందుకు అమలు చేయడం లేదు?

- పదవి కాలం పూర్తయిన అడ్మినిస్ట్రేటివ్ పదవులు ఎందుకు కొనసాగిస్తున్నారు?
- స్పోర్ట్స్ డబ్బులు ఏమయ్యాయి..? : పీడీఎస్‌యు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

తెలంగాణ యూనివర్సిటీ ఈసీ నిర్ణయాలు ఎందుకు అమలు చేయడం లేదని పిడిఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ యూనివర్సిటీ అధికారులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ నగరంలోని కోటగల్లి నీలం రామచంద్రయ్య భవన్‌లో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారికంగా చేసిన ఈసీ నిర్ణయాలను అమలు ఎందుకు జరపడం లేదని, విద్యార్థి సంఘాలు కొట్లాడి అవినీతి అధికారులను వెనక్కి నెట్టితే ఇప్పుడు వచ్చినవాళ్లు వారిపై చర్యలు తీసుకోకుండా చోద్యం చూస్తున్నారని అనానరు. యూనివర్సిటీ విద్యార్థులు కట్టిన డబ్బుల్ని అవినీతి చేసిన అధికారుల నుంచి ఎందుకు రికవరీ చేయడం లేదని ప్రశ్నించారు. అడ్మిన్ పదవుల కాలం పూర్తయిన ఇంక ఎందుకు కొనసాగిస్తున్నారని అన్నారు. నిబంధనాలకు విరుద్ధంగా ఉన్న, వివాదస్పదంగా ఉన్న విషయాల్లో మాత్రం యూనివర్సిటీ అధికారులు దొడ్డి దారిన తాత్కాలిక పాలక మండలి పేరుతో నిర్ణయాలు తీసుకుంటున్నట్లు అనేక అనుమాన వార్తలు వస్తున్నాయని అన్నారు. ఉమెన్స్ హాస్టల్ నిర్మాణం కానీ, మౌలిక వసతుల కల్పన విషయంలో కానీ నిర్ణయాలు ఎందుకు తీసుకోవడం లేదన్నారు. గత పాలక మండలి నిర్ణయాల అమలు, విద్యార్థుల శ్రేయస్సు కోరే నిర్ణయాలు చేయకపోతే భవిష్యత్తులో ఉద్యమించాల్సిన వస్తుందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు దేవిక, సాయి కిరణ్, ముక్త శ్రీ, మనోజ్, తదితరులు పాల్గొన్నారు.



మాట్డాఉతన్న రాజేశ్వర్

పేదవృద్ధులకు బియ్యం పంపిణీ

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని రక్ష స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో జిరాయత్ నగరులో విద్యా హై స్కూల్ ఆవరణలో శుక్రవారం అవ్వకు బువ్వ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి నెలలో భాగంగా పేదలకు ఒక్కొక్కరికి 5 కిలోల చొప్పున ఉచితంగా బియ్యం పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దాదాపు 56 మంది పేదవృద్ధులకు అందజేశారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీనివాస్ ఖాందేష్, ప్రధాన కార్యదర్శి విద్యా ప్రవీణ్ పవార్ మాట్లాడుతూ అవ్వకు బువ్వ కార్యక్రమం ద్వారా పేద వృద్ధులకు తమవంతు సహకారం అందిస్తున్నామని తెలిపారు. రక్షా స్వచ్ఛంధ సేవా సంస్థ తరపున త్వరలో హెల్త్ క్యాంపు నిర్వహిస్తామని అన్నారు. కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి విద్యా ప్రవీణ్ పవార్, ఉపాధ్యక్షులు జిందమ్ నరహరి, విద్యా గోపి కృష్ణ కోశాధికారి గొనె శ్రీధర్, కార్యనిర్వహక కార్యదర్శులు బేతు గంగాధర్, ఖాందేష్ సత్యం, తులసి పట్వారి, సభ్యులు శరత్, విష్ణు, చైతన్య, కళ్యాణ్, సాయి, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.



వృద్ధులకు బియ్యం అందజేస్తున్న నిర్వాహకులు

సీఎం కప్ ఖోఖో పోటీల్లో మామిడిపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి ఉన్నత పాఠశాల 8,9 తరగతులు చదువుతున్న విద్యార్థులు సిహెచ్ పల్లవి, పి.మనోజ్ఞ ఈనెల 2వ తేదీ వరకు సిటీ స్టేడియం వరంగల్ లో జరిగిన పోటీలలో పాల్గొని రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు డి.రవీందర్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయిలో ఎంపికైన విద్యార్థినులను పిఈటి రాజేశ్వర్, కౌన్సిలర్లు మేడిదాల సంగీత రవి గౌడ్, కోన పత్రి కవిత కాశిరాం, ఆకుల రాము, వీడీసీ సభ్యులు రవి ,లక్ష్మణ్, రాజన్న, సాజిద్ ,శ్రీనివాస్ లు అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మోహన్, విటల్, శోభ లింబాద్రి, రేణుక, రాజేశ్వర్, లావణ్య తదితరులు పాల్గొన్నారు.



ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందిస్తు పలువురు

జీవనశైలిని మార్చుకుంటే క్యాన్సర్ దూరం

- ఆహారపు అలవాట్లు మార్చుకోవాలి
- ఎం. చైతన్యకుమార్, కన్సల్టెంట్ అంకాలజిస్టు, క్యాన్సర్ నిపుణుడు క్యాన్సర్‌కేర్ హాస్పటల్-నిజామాబాద్

నవతెలంగాణ-కంఠేశ్వర్

రోజురోజుకు మారుతున్న జీవనశైలిలో ఆహారపు అలవాట్ల వల్ల పురుషులు, మహిళలు అనే తేడా లేకుండా చాలా మంది క్యాన్సర్ల బారిన పడుతున్నారని,. క్యాన్సర్ ఎవరికి ఎప్పుడు, ఎందుకు, ఎలా వస్తుందో చెప్ప లేకుండా ఉందని నిజామాబాద్ నగరంలోని క్యాన్సర్‌కేర్ హాస్పటల్ కన్సల్టెంట్ అంకాలజిస్టు, క్యాన్సర్ నిపుణులు ఎం. చైతన్యకుమార్ తెలిపారు. క్యాన్సర్ శరీరంలోని ఏ భాగంలోనైనా రావొచ్చని, నోరు, ఛాతీ, ఊపిరితిత్తులు, గొంతు, స్వరపేటిక, రొమ్ము, శ్వాసకోశ, ప్రొస్టేట్, పేగు, జీర్ణాశయ, కాలేయ క్యాన్సర్ వంటి దాదాపు 100కు పైగా క్యాన్సర్ రకాలు ఉన్నాయని అన్నారు. 30 సంవత్సరాల్లో ప్రపంచ వ్యాప్తంగా 50 ఏళ్ల లోపు వయస్సు గల వారిలో క్యాన్సర్ కేసులు ఏకంగా 79 శాతం పెరిగాయంటే ఈ వ్యాధి ఏ మేర వ్యాపిస్తుందో తెలుస్తుందన్నారు. సాధారణంగా మన శరీరంలో కణ విభజనలు ఒక క్రమ పద్ధతిలో జరుగుతాయని, అయితే కొన్ని కారణాల వల్ల, ఆ కణాలు నియంత్రణ కోల్పోయి, చాలా వేగంగా, అనియంత్రితంగా (నియంత్రణ లేకుండా) విభజన చెంది కణ సమూహాలుగా ఏర్పడే స్థితినే క్యాన్సర్ అంటారని తెలిపారు. ఈ కణ సమూహాలను కణితి (ట్యూమర్) అని పిలుస్తారని, క్యాన్సర్ కణాలు ముందుగా స్థానిక కణజాలంపైన దాడి చేసి వాటిని నాశనం చేయడమే కాకుండా మన శరీరంలోని రక్తం, శోషరస వ్యవస్థ ద్వారా ఇతర భాగాలకు కూడా వ్యాపిస్తాయన్నారు. ఇలా వ్యాపించే క్యాన్సర్నే మెటాస్టాటిక్ క్యాన్సర్ అంటారని, . అయితే క్యాన్సర్ బారిన పడిన చాలా మందిలో నిరక్షరాస్యత, క్యాన్సర్‌పై సరైన అవగాహన లేకపోవడంతో వ్యాధి తీవ్రత పెరిగి ప్రాణాలు సైతం కోల్పోతున్నారన్నారు.



క్యాన్సర్ రకాలు..

క్యాన్సర్ ప్రారంభమయ్యే కణ రకాన్ని బట్టి వివిధ రకాలుగా వర్గీకరించవచ్చు. కార్సినోమా క్యాన్సర్లలో కార్సినోమాలు అత్యంత సాధారణ రకం. ఈ క్యాన్సర్ చర్మంలో లేదా శరీరం లోపలి అవయవాలని కప్పి ఉంచే కణజాలంలో ప్రారంభమవుతుందని, ఇందులో బేసల్ సెల్ కార్సినోమా, స్క్వామస్ సెల్ కార్సినోమ, ట్రాన్సిషనల్ సెల్ కార్సినోమా అనే వివిధ ఉప రకాలు ఉంటాయని తెలిపారు.

క్యాన్సర్ లక్షణాలు..

అజీర్ణం లేదా గుండెల్లో మంట. రాత్రుళ్లు ఎక్కువ చెమట పట్టడం. గొంతు, ముక్కు నుంచి రక్తం కారడం. దగ్గు మానకుండా రావడం. ఊపిరి ఆడకపోవడం. ఆకలి లేకపోవడం మరియు అనుకోకుండా బరువు తగ్గడం. మింగడంలో ఇబ్బంది పడడం మరియు రక్త వాంతులవ్వడం. మూత్రంలో రక్తం, మూత్ర విసర్జన సమయంలో ఇబ్బంది పడడం. శరీరంలో కొత్తగా కణితులు మరియు పుట్టుమచ్చలు ఏర్పడడం. నోటి లోపల చిన్నగా తెలుపు లేదా ఎరుపు బొబ్బలు రావడం. రొమ్ములు, చనుమొలల్లో, చర్మంలో మార్పులు రావడం.

స్క్రీనింగ్ వల్ల ఉపయోగాలు...

క్యాన్సర్ని మొదటి స్టేజ్ కన్నా ముందే గుర్తిస్తే దాన్ని 100శాతం నయం చేయవచ్చు. రొమ్ము క్యాన్సర్ 40 సంవత్సరాల పైబడిన వారు ప్రతి ఒక్కరూ చేయించుకోవాలి. ప్రతి నెల స్వయం పరీక్ష రొమ్ము, చంకలో చేయించుకోవాలి. సంవత్సరానికి ఒకసారి డాక్టర్ చెకప్ తప్పనిసరి ఉండాలి. రెండు సంవత్సరాలకు ఒకసారి మెమోగ్రఫీ పరీక్ష చేయించుకోవాలి. గర్భాశయ క్యాన్సర్ 21 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు చేయించుకోవాలి. మూడు సంవత్సరాలకు ఒకసారి పాప్స్ నియర్ పరీక్ష చేసుకోవాలి

ముందు గుర్తిస్తే ముప్పు తక్కువ...

ఉమ్మడి జిల్లా పరిధిలో ఎక్కువగా గర్భాశయ, రొమ్ము, నోటి, అన్నవాహిక, పెద్దపేగు క్యాన్సర్లు కనిపిస్తు న్నాయి. వీటిని ప్రాథమిక స్థాయిలో గుర్తించి చికిత్స అందిస్తే ప్రాణాపాయం నుంచి బయటపడవచ్చు. చికిత్స భారాన్ని తగ్గిం చడానికి వీలుంది. రొమ్ము క్యాన్సర్ నియంత్రణకు నెలకోసారి స్వీయ పరీక్ష ఏడాదికి డార్టర్, రెండేళ్లకు మెమోగ్రఫీ చేయించుకోవాలి. గర్భాశయ క్యాన్సర్ రాకూడదంటే మూడేళ్లకోసారి పాప్ స్మియర్ పరీక్ష చేయించుకోవాలి. 9నుంచి 15 ఏళ్లలో టీకా తీసుకోవాలి. నోటి క్యాన్సర్ నియంత్రణకు పొగాకు ఉత్ప త్తులను మానుకోవాలి. అన్నవాహిక. పెద్దపేగు క్యాన్సర్లు మసాల ఆహారం, రెడ్ మీట్, అల్కాహాల్ వంటివి తగ్గిస్తే వాటి బారిన పడ కుండా జాగ్రత్తపడొచ్చు. భయం, అపోహలు వీడి వైద్యులను సకాలంలో సంప్రదించి పరీక్షలు చేయించుకుంటే నియంత్రణ సాధ్యం.ఈ మధ్య కాలంలో క్యాన్సర్‌కు అధునాతన ట్రీట్మెంట్ విధానాలైన కీమోథెరపీ, హార్మోన్ థెరపీ, ఇమ్యునోథెరపీ, టార్గెటెడ్ థెరపీ, బోన్ మ్యారో ట్రాన్స్ ప్లాంట్ వంటి ఉత్తమ చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. అయితే సర్జరీ సక్సెస్ రేట్ అనేది ఆ క్యాన్సర్ యొక్క రకం, తీవ్రతను బట్టి ఉంటుంది. అంతేకాకుండా జన్యు పరీక్షలు, రక్త పరీక్షలు, ఇమేజింగ్ (సీఎక్స్‌అర్, యుఎస్‌జీ, సిటి, ఎంఆర్‌ఐ, పీఇటి, సీటి) వంటి క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవడం ద్వారా క్యాన్సర్లను గుర్తించవచ్చు. అయితే క్యాన్సర్‌కు తొలి దశలోనే చికిత్స తీసుకోవడం ద్వారా క్యాన్సర్ మరణాల్లో దాదాపు సగానికి పైగా మరణాల రేట్లను తగ్గించవచ్చు. ముఖ్యంగా ఆహారపు అలవాట్లను మరియు జీవనశైలిని మార్చుకోవడం ద్వారా క్యాన్సర్ బారిన పడకుండా జాగ్రత్త పడవచ్చు.

టివియువి క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-నిజాంబాద్ సిటీ

తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా విద్యాధికారి అశోక్ శుక్ర వారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఇఓ అశోక్ మాట్లాడుతూ తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక విద్యార్థుల సమస్యలపై పోరాటం చేస్తున్న విద్యార్థి సంఘం టివియువి అన్నారు. కార్యక్రమంలో టివియువి రాష్ట్ర కో వర్కింగ్ ప్రెసిడెంట్ లాల్ సింగ్, నిజామాబాద్ నగర కన్వీనర్, సుభాష్, నవిన్ , అజయ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రెసిడెన్సి పాఠశాల విద్యార్థికి సెపక్ తక్రలో కాంస్య పతకం



నవతెలంగాణ-మోపాల్

మోపాల్ గ్రామ శివారులో గల ప్రెసిడెన్సి ఉన్నత పాఠశాల విద్యార్థి అన్నం సాత్విక్, ఎన్ భవ్యశ్రీ రెడ్డి జాతీయ 'సెపక్ తక్రా' 27 వ సబ్ జూనియర్ పోటీల్లో సాత్విక్ ప్రతిభ కనబరిచి 3 వ స్థానం లో నిలిచి కాంస్య పథకాన్ని కైవసం చేసుకున్నాడు. భవ్యశ్రీకి పార్టిసిపేట్ సర్టిఫికెట్ ప్రదానం చేశారు. ఈ పోటీలు కేరళ రాష్ట్రం లోని త్రీకర్పూర్, కాసరగొడ్ లో డిసెంబర్ 22 నుండి 26 వరకు జరిగాయి. సాత్విక్ చూపిన ప్రతిభకు పాఠశాల డైరెక్టర్ నల్ల శ్రావ్య అభినందించారు. చైర్మన్ శమంత మాట్లాడుతూ.. ఇలాంటి ఆటలు విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట అవుతాయని అన్నారు. ప్రధానాచార్యులు పవన కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాస్, లక్ష్మణ్, జ్యోతి, ఉపాధ్యాయులు అభినందించారు.

కార్మికుల పక్షాన నవతెలంగాణ

• తహసీల్దార్ ధన్వాల్

నవతెలంగాణ-ఎడపల్లి

నవతెలంగాణ దినపత్రిక కార్మికుల పక్షాన పనిచేస్తుందని తహసీల్దార్ ధన్వాల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో నవతెలంగాణ క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. నిరంతరం కార్మికుల సమస్యల కోసం నవతెలంగాణ కృషి చేస్తుందని వివరించారు. కార్యక్రమంలో ఎడపల్లి నవతెలంగాణ రిపోర్టర్ పోశెట్టి పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్

రెండు లక్షల రుణమాఫీ చేయాలని వినతి

నవతెలంగాణ-తాడ్వాయి

రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని కోరుతూ తహసీల్దార్ రహీముద్దీన్‌కు శుక్రవారం వినతిపత్రాన్ని అందజేసినట్లు బీజేపీ మండలాధ్యక్షులు సంతోష్‌రెడ్డి తెలిపారు. ఎన్నికల సమయంలో రైతులకు రెండులక్షల రుణమాఫీ చేస్తామని, కౌలు రైతులకు రూ.12000 ఇస్తామని హామీనిచ్చి సంవత్సరం పూర్తయినప్పటికీ పూర్తిగా అమలు చేయడం లేదని కోరుతూ తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి నిరసన తెలిపారు. అనంతరం తహసీల్దార్ రహీముద్దీన్‌కు మెమోరాండం అందజేసినట్లు తెలిపారు. రాష్ట్ర కిసాన్ మోర్చా ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో పులగం రవీందర్‌రెడ్డి, వెంకట్రావు, లింగారావు, ఎం.దత్తాత్రేయ, డాక్టర్ రమేష్ నాయి, డాక్టర్ రవికుమార్, సంజీవరెడ్డి ఆయా గ్రామాల కార్యకర్తలు తదితరులున్నారు.



భిక్కనూర్ : సిద్ధార్థ పాఠశాలలో..



కామారెడ్డి : అక్షర ఉన్నత పాఠశాలలో..



రాజంపేట్‌లో..

బడుల్లో సంక్రాంతి వేడుకలు

• ముగ్గులు వేసిన విద్యార్థినీలు • పతంగులు ఎగురవేసిన విద్యార్థులు

• ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు

నవతెలంగాణ-విలేకరుల బృందం

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పలు గ్రామాల్లోని ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలల్లో సంక్రాంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు పతంగులు ఎగురవేశారు. విద్యార్థులు రకరకాల ముగ్గులు వేసి పాఠశాల ఆవరణ అందంగా అలంకరించారు. అదేవిధంగా విద్యార్థులు గాలిపటాలను ఎగురవేశారు. విద్యార్థులు దాండియా పాటలు పాడుతూ పండగ వేడుకలను నిర్వహించుకున్నారు.



రెంజల్‌లో..



నాగిరెడ్డిపేట్‌లో..



సదాశివనగర్‌లో..



గాంధారి : పతంగులు ఎగురవేస్తున్న దృశ్యం

నిబంధనల మేరకు వాహనాలు నడపాలి

• బోధన్ ఏసీపీ శ్రీనివాస్

నవతెలంగాణ-బోధన్

ప్రతి ఒక్క వాహనదారులు నిబంధనల మేరకు వాహనాలు నడపాలని బోధన్ ఏసీపీ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం బోధన్ పట్టణంలోని ఆచన్‌పల్లిలో గల ఇందూర్ హైస్కూల్‌లో జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన అవగాహనా సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలో చాలామంది నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడంతోనే రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. ప్రతి వాహనదారుడు నిబంధనలు పాటించాలని, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులకు ట్రాఫిక్ రూల్స్ పాటించేలా చెప్పాలని అన్నారు. అనంతరం పాఠశాల యాజమాన్యం అధికారులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఐ శ్రీనివాస్, పట్టణ సీఐ వెంకటనారాయణ, కరస్పాండెంట్ కొడాలి కిశోర్, హెచ్ఎం రామారావు, స్వాతి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏసీపీ

విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు

నవతెలంగాణ-రెంజల్

మండల కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో శుక్రవారం బోధన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తహసిల్దార్ శ్రవణ్ కుమార్, సూపరింటెండెంట్ శ్రీనివాస్, పాఠశాల ప్రిన్సిపాల్ అర్షియా నాజాం ప్రారంభించారు. ఈ పాఠశాలలోని సుమారు 200 మంది విద్యార్థులకు కంటి పరీక్షలను నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు వండిన మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించారు. ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలన్న తలంపుతో 40శాతం మెస్ చార్జీలను పెంచిదని, అందులో భాగంగా వారికి నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సిబ్బందిని ఆదేశించారు. వారి వెంట కిసాన్ సెల్ మండల అధ్యక్షులు ఆగంటి సురేందర్ గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

నవతెలంగాణ-భిక్కనూర్

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను విస్మరించి రైతులను మోసం చేస్తుందని బిజెపి మండల అధ్యక్షులు రమేష్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు జైపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం భిక్కనూరు పట్టణ కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులకు భరోసా పేరుతో ఎకరాకు ఖరీఫ్, రబీకి కలిపి ఏడాదికి రూ.15000 ఇస్తామని మేనిఫెస్టోలో పేర్కొని ఇప్పటివరకు రైతులకు ఎలాంటి ఆర్థిక సహాయం చేయలేదని తెలిపారు. రుణమాఫీ పేరుతో నామమాత్రపు రుణమాఫీ చేసి కాలయాపన చేస్తుందని ఆరోపించారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా రెండు లక్షలను మాఫీ చేయాలని, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి తిరుమలేష్, మహిళా మోర్చా అధ్యక్షురాలు లక్ష్మీ ప్రమీల, కార్యవర్గ సభ్యులు రెడ్డి గారి రమేష్ రెడ్డి, నరేందర్ రెడ్డి, ఎస్సీ మోర్చా అధ్యక్షులు రాకేష్, నాయకులు ప్రవీణ్ గౌడ్, రాఘవరెడ్డి, నరేందర్, చంద్రం, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

కుల పెద్దలకు సన్మానం

నవతెలంగాణ-తాడ్వాయి

గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో వివిధ కుల సంఘాల పెద్దలకు శుక్రవారం సన్మానించినట్లు కమిటీ ఉపాధ్యక్షులు మెట్టు బాలరాజ్ తెలిపారు. గత రెండు సంవత్సరాల నుంచి కమిటీ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు చేపట్టామని, మరికొన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు సమయం లేకపోవడంతో మండల కేంద్రంలోని ఆయా కుల సంఘాల పెద్దలతో అభివృద్ధి పనులపై చర్చించి గ్రామాభివృద్ధి కమిటీ సమయాన్ని మరికొంత కాలం పొడిగిస్తున్నట్లు గ్రామ పెద్దల తీర్మానంతో ఆమోదించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మేకల రాజు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మానవ వికాసానికి పుస్తకాలు దోహదం

నవతెలంగాణ-భిక్కనూర్

మానవ వికాసానికి పుస్తకాలు దోహదం చేస్తాయని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ రఘు తెలిపారు. శుక్రవారం మండలంలోని సిద్ధ రామేశ్వరనగర్ గ్రామ సమీపంలో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో భిక్కనూరులో 2002 నుంచి 2012 వరకు పనిచేసిన ఫిజికల్ డైరెక్టర్ బి.నర్సింగ్ రావు "అల్ల కొండ ఊరు ఉత్సవం- ఐదు ఆలయాలకు ప్రసిద్ధి" అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంత సంపాదించాం అనేది ముఖ్యం కాదని.. సమాజానికి ఉపయోగపడి ఏ పని ఏదైనా గుర్తుండిపోయే ఆ విధంగా రచించిన ఈ పుస్తకం విద్యార్థుల లోకానికి, సమాజానికి పూర్వ చరిత్రగా ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ వెంకటేష్, రామ్ శంకర్, లైబ్రేరియన్ రాంబాబు, రామచంద్రం బాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-భిక్కనూర్

పట్టణ కేంద్రంలో విద్యుత్ ఉద్యోగులు గంగాధర్, నాగరాజు తల్లి అనంతవరం సిద్ధవ్వ ఇటీవల కాలంలో మరణించడంతో విషయం తెలుసుకున్న జిల్లా విద్యుత్ ఎస్ఈ శ్రావణ్ కుమార్, డిఈఈ కళ్యాణ్ చక్రవర్తి తోటి విద్యుత్ ఉద్యోగి కుటుంబాన్ని పరామర్శించి మరణానికి గల కారణాలు అడిగి తెలుసుకుని ఓదార్చారు. విద్యుత్ ఎస్ఈ వెంట ఏడిఈ సుదర్శన్, కిరణ్ చైతన్య, ఏఈ సంకీర్త, విద్యుత్ ఉద్యోగులున్నారు.

ఆర్టిజన్‌ల సమస్యలపై వినతి

నవతెలంగాణ-బోధన్

ఆర్టిజన్‌ల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించేలా కృషి చేయాలని కోరుతూ ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీకి ఆర్టిజన్‌లు శుక్రవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఆర్టిజన్ల గురించి రాష్ట్ర ఆర్టీసీ జేఏసీ తరఫున, నిజామాబాద్ జిల్లా జేఏసీ తరఫున షబ్బీర్ అలీని కలుసుకున్నారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ సానుకూలంగా స్పందించి, నేటి క్యాబినేట్ సమావేశంలో చర్చిస్తామని తెలిపినట్లు ఆర్టిజన్‌లు తెలిపారు. ఆర్టిజన్‌లు షబ్బీర్ అలీకి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా చైర్మన్ సుజాతల్లి రవి కిరణ్, వైస్ చైర్మన్ గుంటి రాములు, ఆరిఫ్, ఖానాన్, రాష్ట్ర కన్వీనర్ వజీర్ తదితరులు పాల్గొన్నారు.

యంగ్ ఇండియాకె బోల్ సీజన్ పోస్టర్ల ఆవిష్కరణ

నవతెలంగాణ-భిక్కనూర్

యంగ్ ఇండియా కె బోల్ సీజన్ 5 భాగంగా పోస్టర్లను భిక్కనూర్ పట్టణ కేంద్రంలోని ఎస్‌వి గార్డెన్‌లో కాంగ్రెస్ మండల నాయకులు ఆవిష్కరించారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సోషల్ స్టడీస్‌పై వ్యాసరచన స్పోకింగ్, డిబేట్ కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భీమ్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్, పట్టణ అధ్యక్షులు దయాకర్‌రెడ్డి, సీనియర్ నాయకులు లింబాద్రి, రవి, మైపాల్‌రెడ్డి, ఆంజనేయులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా పనులు

• ఉపాధిహామీ సామాజిక తనిఖీలో బహిర్గతం

నవతెలంగాణ-దోమకొండ



సామాజిక తనిఖీని నిర్వహిస్తున్న అధికారులు

మండల పరిషత్ కార్యాలయం వద్ద ఏపీడీ వామన్‌రావు ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం 15వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాలలో 2023-24 సంవత్సరంలో రూ.కోటి 73 లక్షల నిధులతో చేపట్టిన ఉపాధి హామీ పనుల వివరాలను సామాజిక తనిఖీ బృందం డిఆర్‌పిలు చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఉపాధిహామీలో దోమకొండ, ముత్యంపేట్, చింతామన్‌పల్లి, సీతారాంపూర్ గ్రామాలలో రూ.2 లక్షలు ఎలాంటి ఎంబీ రికార్డ్, బిల్లులు లేకుండా మొక్కలకు నీటి సరఫరా చేశామని ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్లు ట్యాంకర్ బిల్లులు చెల్లించారని డిఆర్పిలు ప్రజా వేదికలో తెలిపారు. దోమకొండ గ్రామంలో చనిపోయిన ఉపాధిహామీ కూలీ అకౌంట్‌లో కూలి డబ్బులు వేశారని, వాచన్‌వాడు పేమెంట్ అదనంగా చెల్లింపులు చేశారని, నాటిన మొక్కలు యాభై శాతం చనిపోయాయని తెలిపారు. చింతామనుపల్లి గ్రామంలో సాగు భూమిలో ల్యాండ్ లెవలింగ్ పనులు చేశారని, రైతుల పాసు పుస్తకాలు లేకున్నా ల్యాండ్ లెవలింగ్ పనులు చేశారని అన్నారు. మాస్టారులో కొట్టివేతలు ఉన్నాయని, క్రీడా ప్రాంగణం పనులు ఎంబీ రికార్డ్ చేయకుండా బిల్లులు చేశారని వివరించారు. గ్రామంలో 900 వందల మొక్కలు చనిపోయాయని తెలిపారు, ముత్యంపేట్ గ్రామంలో పీడర్ చలాన్ కాలువ పనుల ఎంబీ రికార్డ్ అదనంగా చేయడంతో పని ప్రదేశంలో కొలతలు చేయగా 80 వేల రూపాయలు అదనంగా చెల్లింపులు చేశారని, క్రీడా ప్రాంగణంలో 82 శాతం, అవెన్యూ ప్లాంటేషన్‌లో 55 శాతం మొక్కలు చనిపోయాయని, పని ప్రదేశంలో పేరు, బోర్డును ఏర్పాటు చేయడం లేదని తెలిపారు. అంబరిపేట గ్రామంలో వాచన్‌వాడు అమౌంట్ అదనంగా చెల్లింపులు చేశారని తెలిపారు. వీటితో పాటు ఆయా గ్రామాలలో మాస్టారులలో తప్పులు ఉన్నాయని, కూలీలకు అదనంగా డబ్బులు చెల్లించారని, ఉపాధి హామీ పథకం నిబంధనలు పాటించకుండా.. పనులు చేపట్టారని సామాజిక తనిఖీ డిఆర్‌పిల్ తెలిపారు. గ్రామాలలో నాటిన మొక్కలలో కొన్ని మొక్కలు చనిపోయాయని, ఉపాధి హామీ పనుల మాస్టారులో కూలీల సంతకాలు లేకున్నా బిల్లులు చేశారని వివరించారు. ఉపాధి హామీలో సామాజిక బృందం సభ్యులు ప్రజా వేదికలో అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్, ఏపీవో రజని, టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, సామాజిక తనిఖీ బృందం సభ్యులు ఉన్నారు.

క్రీడాకారులకు టీ షర్టుల వితరణ

నవతెలంగాణ-రామారెడ్డి

మండల కేంద్రంలో క్రికెట్ టోర్నమెంట్ సందర్భంగా నారెడ్డి స్వచ్ఛంద సంస్థ ద్వారా శుక్రవారం 20 మంది క్రీడాకారులకు టీషర్ట్‌లను నారెడ్డి స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు నారెడ్డి మోహన్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు, శారీరకంగా ఆరోగ్యంగా ఉంటారని, పూర్వ రోజుల్లో అనేక ఆటలు ఆడేవారని, నేటి తరం యువకులు ఆన్లైన్ గేమ్‌లకు అలవాటు పడ్డారని, యువత మైదానంలో క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. ఈ సందర్భంగా క్రీడాకారులు మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రగోతంరెడ్డి, ఓబీసీ సెల్ మండలాధ్యక్షులు బండి ప్రవీణ్, పోతున్న భాస్కర్‌రెడ్డి, మద్దికుంట దయానంద్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయం వద్ద వాష్ రూమ్ నిర్మాణానికి భూమిపూజ

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

మండలంలోని తాండూర్ గ్రామంలో గల త్రిలింగ రామేశ్వర ఆలయం ఆవరణలో భక్తుల సౌకర్యార్థం రూ.5లక్షల రూపాయలతో వాష్ రూమ్‌లు నిర్మించడానికి శుక్రవారం భూమిపూజ చేసినట్లు ఆలయ ధర్మకర్త కొమ్మ దత్తు తెలిపారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు ఐదు లక్షల రూపాయలను మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్, ఎల్లారెడ్డి ఏఎంసీ చైర్మన్ రజిత వెంకటరామిరెడ్డి, క్రమశిక్షణ సంఘం సభ్యులు రామచంద్రరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాసరెడ్డి, తాండూర్ సొసైటీ చైర్మన్ ఆకిడి గంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దివిటీ కిష్టయ్య, మధు తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని కళ్యాపూర్ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు పూజారి లింగం పేర్కొన్నారు.

లబ్దిదారులకు న్యాయం చేయండి

• కారోబార్‌పై చర్యలు తీసుకోవాలి

• తహసీల్దార్‌కు బీఆర్ఎస్, కాంగ్రెస్ వేర్వేరుగా వినతులు

నవతెలంగాణ-వర్ని(మోస్రా)

మోస్రా మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలో గతంలో పనిచేసిన కారోబార్ జిన్నా రాములు అనే వ్యక్తి డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మించుకున్న లబ్దిదారులకు బిల్లులు ఇప్పిస్తానని నమ్మబలికి ఒక్కొక్కరికి వద్ద నుంచి రూ.6500 లంచం తీసుకున్నాడని కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ఈ మేరకు మండల కేంద్రంలో తహసీల్దార్‌కు ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వేర్వేరుగా వినతిపత్రాలను అందజేశారు. ప్రభుత్వాల పేర్లను బద్నాం చేసి లబ్దిదారులను మోసం చేసిన వ్యక్తిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని రెడ్డిపేట గ్రామానికి చెందిన ఎం.సుభాష్ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొంది, ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా.. రూ.60,000 విలువ గల చెక్కును జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్‌రెడ్డి కాంగ్రెస్ నాయకులతో కలిసి శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రగోతంరెడ్డి, నాయిని నర్సింలు, మద్దికుంట దయానంద్, కుమ్మరి శంకర్, ఇర్షద్, విట్టల్ నాయక్ తదితరులున్నారు.

6 గ్యారంటీలను అమలు చేయాలి

నవతెలంగాణ-మద్నూర్

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి మద్నూర్ మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ ఎండి ముజీబ్‌కు వినతిపత్రాన్ని అందజేశారు.